www.peoplesnews.in

పీపుల్స్ న్యూస్

హైదరాబాద్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 174 బుధవారం, నవంబర్ 11, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



కరవు రైతులకు అండగా బ్యాంకులు నిలవాలి

- అర్హులైన రైతుల పంట రుణాల రీషెడ్యూల్‌కు ఆదేశాలు
- రబీ సీజన్‌లో కొత్త రుణాలు సకాలంలో అందించాలి
- 365 మండలాల్లో కరవు.. 111 మండలాల్లో తీవ్ర పరిస్థితులు
- బ్యాంకర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిశానిర్దేశం



హైదరాబాద్,నవంబర్ 10 : రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న కరవు పరిస్థితుల నేపథ్యంలో రైతులకు బ్యాంకులు అండగా నిలవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. కరవుతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హులైన రైతుల పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు.

మిగతా2లో...


ప్రజల నమ్మకమే పోలీసుల బలం!

- ప్రజల కోసం అధికార హోదాను జాగ్రత్తగా వినియోగించాలి
- పోలీసు అధికారులు నిజాయితీ, అంకితభావంతో పనిచేయాలి
- అవసరమైతే అధ్యయనం కోసం విదేశాలకు పంపిస్తాం
- ప్రొబేషనరీ డీఎస్పీలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం




భారత్ సమ్మిట్‌కు రాహుల్ గాంధీకి ఆహ్వానం

- హైదరాబాద్ సదస్సులో పాల్గొనాలని మహేశ్ గౌడ్ వినతి.. 100 దేశాల ప్రతినిధులకు ఆహ్వానం




13న బంగాళాఖాతంలో అల్పపీడనం

- తదుపరి 24 గంటల్లో తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం



చంద్రబాబు కేసులపై హైకోర్టు తీర్పు రిజర్వ్

- సీబీఐ, ఈడీకి అప్పగించాలన్న పిటిషన్లపై ఇరుపక్షాల వాదనలు పూర్తి



అమరావతి,10 : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇతరులపై గతంలో నమోదైన పలు కేసు ల దర్యాప్తును సీబీఐ, ఈడీకి అప్పగిం చాలన్న పిటిషన్లపై

మిగతా2లో...

డిజిటల్ అరెస్టులు, సైబర్ మోసాల కట్టడికి సుప్రీంకోర్టు చర్యలు

- వాట్సాప్ సహా డిజిటల్ వేదికలకు కీలక ఆదేశాలు..
- అనుమానాస్పద లావాదేవీల నిలిపివేతకు సూచనలు



416 గ్రామాల్లో భూ రీసర్వే పూర్తి

- వెయ్యి గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే ప్రక్రియ
- చిన్న పొరపాటు కూడా భవిష్యత్తులో భూ వివాదాలకు కారణం కాకూడదు
- అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం



హైదరాబాద్,నవంబర్ 10 : రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు 416 గ్రామాల్లో సర్వే పూర్తికాగా, వెయ్యికి పైగా గ్రామాల్లో సర్వే పనులు ప్రారంభమయ్యాయి. తొలి దశలో మొత్తం 2,720 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. తరతరాలుగా కొనసాగుతున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతోపాటు ప్రతి భూ యజమానికి స్పష్టమైన

మిగతా2లో...



ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తున్న బీజేపీ

- మోదీ ప్రభుత్వ విధానాలపై సోనియాగాంధీ విమర్శలు
- దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, మీడియా స్వేచ్ఛపై ఆందోళన

న్యూఢిల్లీ,నవంబర్ 10 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్థలను క్రమంగా నిర్వీర్యం చేస్తోందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ విమర్శించారు. రాజకీయ, ఆర్థిక అధికారాన్ని కేంద్రీకరిస్తూ ప్రతిపక్షాల గొంతును నొక్కేస్తోందని ఆరోపించారు. మంగళవారం విడుదలైన తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'లో

మిగతా2లో...

టర్కీ ఉక్కు కర్మాగారంలో ఘోర ప్రమాదం..

- భారీ పేలుడులో 16 మంది మృతి
- 13 మందికి గాయాలు..
- మరమ్మతు పనుల సమయంలో ఘటన



శిక్షణార్థులకు అంతర్జాతీయ వసతి సదుపాయం

- జీఎస్ఐలో నలంద ఇంటర్నేషనల్ హాస్టల్ ప్రారంభం
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం



హైదరాబాద్,నవంబర్ 10 : వివిధ ప్రాంతాల నుంచి శిక్షణ కోసం హైదరాబాద్‌కు వచ్చే విద్యార్థులు, శిక్షణార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించే దిశగా మరో ముందడుగు పడింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్‌లో నూతనంగా నిర్మించిన నలంద

మిగతా2లో...

ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరుస్తున్న బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ విధానాలు, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరుపై పలు అంశాలను ప్రస్తావించారు. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ఉపయోగిస్తున్నారని సోనియా ఆరోపించారు. ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేస్తూ, పార్లమెంటులో తగిన చర్చ లేకుండానే కీలక బిల్లులను ఆమోదిస్తున్నారని విమర్శించారు. ప్రధాన స్రవంతి మీడియాలోని కొన్ని విభాగాలు స్వతంత్రతను కోల్పోయాయని, ప్రభుత్వాన్ని విమర్శించేవారిపై సామాజిక మాధ్యమాల్లో దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 2016 నోట్ల రద్దు నిర్ణయం ప్రజలకు, వ్యాపార రంగానికి తీవ్ర ఇబ్బందులు కలిగించిందని తెలిపారు. జీఎస్టీ అమలుతోనూ సమస్యలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో ఆర్ఎస్ఎస్ భావజాల ప్రభావం పెరుగుతోందని, పాఠ్యపుస్తకాల్లో మార్పులు, నియామకాల ద్వారా విద్యా వ్యవస్థపై ప్రభావం చూపుతున్నారని ఆరోపించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు పేర్లు మార్చి, వాటి పరిధిని తగ్గించారని సోనియా విమర్శించారు. మైనారిటీలు, దళితులపై దాడులు, నిరసనలపై ఆంక్షలు వంటి అంశాలపైనా ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని తన ఆత్మకథలో పేర్కొన్నారు.

డిజిటల్ అరెస్టులు, సైబర్ మోసాల కట్టడికి సుప్రీంకోర్టు చర్యలు

న్యూఢిల్లీ,నవంబర్ 10 : దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిజిటల్ అరెస్టు మోసాలు, సైబర్ నేరాలను అరికట్టేందుకు సుప్రీంకోర్టు కీలక చర్యలకు ఉపక్రమించింది. ఈ తరహా నేరాల నివారణకు తీసుకోనున్న చర్యలు, రూపొందించిన ప్రతిపాదనల వివరాలను సమర్పించాలని వాట్సాప్‌తో పాటు ఇతర డిజిటల్ వేదికలను ఆదేశించింది. తమ ప్రతిపాదనలను భారత సైబర్ నేరాల సమన్వయ కేంద్రం (ఐ4సీ)కి కూడా అందజేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. డిజిటల్ అరెస్టు మోసాలపై సుప్రీంకోర్టు స్వయంగా విచారణ చేపట్టి, గత కొన్ని నెలలుగా పరిస్థితిని పర్యవేక్షిస్తోంది.

ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇచ్చిన ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై నివేదిక సమర్పించింది. ఇందులో భాగంగా పోలీసు, ఇతర ప్రభుత్వ అధికారుల పేర్లతో ప్రజలను మోసగిస్తున్న సైబర్ నేరగాళ్లకు సంబంధించిన సుమారు 9,400 ఖాతాలను వాట్సాప్ నిషేధించినట్లు వెల్లడించింది. సైబర్ మోసాల బారినపడి డబ్బులు కోల్పోతున్న బాధితులకు న్యాయం జరిగేలా బ్యాంకులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ధర్మాసనం సూచించింది. బ్యాంకుల నిర్లక్ష్యం లేదా తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే మోసాలు జరిగినట్లు దర్యాప్తులో తేలితే బాధితులకు నష్టపరిహారం చెల్లించే అంశాన్ని పరిశీలించాలని పేర్కొంది. అలాగే అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలను తాత్కాలికంగా నిలిపివేయడం, వెంటనే పోలీసు అధికారులను అప్రమత్తం చేయడం వంటి రక్షణ చర్యలను రూపొందించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ని ఆదేశించింది. అధీకృత ఆర్థిక సంస్థల జాబితాను నవంబర్ 23లోగా సమర్పించాలని సూచించింది. ఈ కేసులో తదుపరి విచారణను నవంబర్ 23కు వాయిదా వేసింది.

ప్రజల నమ్మకమే పోలీసుల బలం!

హైదరాబాద్,నవంబర్ 10 : సమాజంలో పోలీస్ వ్యవస్థకు ఉన్న విశ్వసనీయతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలు పోలీసులను నమ్మి తమ సమస్యల పరిష్కారం కోసం ఆశ్రయించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు అధికారులకు లభించిన హోదాను ప్రజాసేవ కోసమే వినియోగించా లని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో నిర్వహించిన ప్రొబేషనరీ డీఎస్పీల ముఖాముఖి కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు అందజేశారు. క్రైమ్ సీన్స్ ఫోరెన్సిక్ హ్యాండ్‌బుక్‌ను ఆవిష్కరించారు. **పారదర్శకంగా నియామకాలు..** గతంలో గ్రూప్-1 నియామకాలు ఆలస్యం కావడంతో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని సీఎం గుర్తుచేశారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత యూపీఎస్సీ విధానాలను అధ్యయనం చేసి టీజీపీఎస్సీని అదే తరహాలో తీర్చిదిద్దినట్లు తెలిపారు. పోటీ పరీక్షల నిర్వహణలో అనుభవం, చిత్తశుద్ధి ఉన్నవారిని కమిషన్ సభ్యులుగా నియమించామని చెప్పారు. మొత్తం 112 మంది డీఎస్పీల నియామకాల్లో పూర్తి పారదర్శకత పాటించామని వెల్లడించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారి పిల్లలు కూడా ఈ నియామకాల్లో ఎంపికయ్యారని పేర్కొన్నారు. నియామకాలపై కొందరు కోట్ల రూపాయల అవినీతి జరిగిందంటూ ఆరోపణలు చేసినప్పటికీ, ప్రభుత్వం సుప్రీంకోర్టు వరకు వెళ్లి నియామకాలను పూర్తి చేసిందని తెలిపారు. **ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి..** కొత్తగా పోలీసు శాఖలోకి వచ్చిన డీఎస్పీలు తమ నేపథ్యాన్ని, ఏ లక్ష్యంతో ఈ శాఖలో చేరారో ఎప్పుడూ మరిచిపోవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. రాబోయే 30 ఏళ్ల తెలంగాణ భవిష్యత్తు ఏ దిశగా సాగాలన్నది పోలీసు అధికారుల పనితీరుపైనా ఆధారపడి ఉంటుందని అన్నారు. నిజాయితీగా విధులు నిర్వర్తిస్తూ బాధ్యతతో పనిచేయాలని, ప్రజల సమస్యలను ఓపికగా వినాలని సూచించారు. బాధితులను కూర్చోబెట్టి ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలని చెప్పారు. అధికారుల నిర్ణయాలు, వారి నుంచి వచ్చే అభిప్రాయాలు ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. **మారుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..** ప్రస్తుతం నేరాల స్వరూపం వేగంగా మారుతోందని, ముఖ్యంగా సైబర్ నేరాల ద్వారా వ్యక్తులను ప్రత్యక్షంగా కలవకుండానే వారి ఆస్తులను దోచుకుంటున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ సరఫరా, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థలను తీసుకొచ్చిందని వివరించారు. డ్రగ్స్ నియంత్రణ కోసం ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, ట్రాఫిక్, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల కట్టడికి ఆధునిక విధానాలను అమలు చేస్తున్నామని చెప్పారు. **విదేశాల్లో శిక్షణకు అవకాశం..** పోలీసు అధికారులు వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సీఎం సూచించారు. అవసరమైతే నూతన డీఎస్పీలను మరింత అధ్యయనం, ఆధునిక పోలీసింగ్ విధానాల అవగాహన కోసం విదేశాలకు పంపిస్తామని ప్రకటించారు. విధి నిర్వహణతోపాటు శారీరక దృఢత్వంపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు శివధర్‌రెడ్డి, ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ చైర్‌పర్సన్ శాంతకుమారి, డీజీపీ సీవీ ఆనంద్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కరవు రైతులకు అండగా బ్యాంకులు నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు అవసరమైన ఆర్థిక సహకారం అందించి, వారు తదుపరి వ్యవసాయ సీజన్‌ను ఆత్మవిశ్వాసంతో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్‌ఎల్‌బీసీ) సమావేశానికి భట్టి విక్రమార్క హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని 365 మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించామని, వీటిలో 111 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో బ్యాంకులు ప్రత్యేక చొరవ తీసుకుని రైతులకు అవసరమైన రుణ సదుపాయాలు కల్పించాలని కోరారు. **రబీ రుణాలు సకాలంలో అందించాలి** రబీ సీజన్‌కు సంబంధించి కొత్త పంట రుణాలను సకాలంలో మంజూరు చేయాలని భట్టి సూచించారు. రుణాల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, అర్హత కలిగిన ప్రతి రైతుకు సులభంగా రుణాలు అందేలా చూడాలని ఆదేశించారు. తక్కువ నీటితో సాగు చేసుకునే పంటలకు ప్రాధాన్యతనిస్తూ రుణాలు మంజూరు చేయాలని, పంటల మార్పిడి, సూక్ష్మ సేద్యానికి ఆర్థిక సహకారం అందించాలని సూచించారు. **రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు** కరవు ప్రభావంతో వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వారికి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కనీసం 10 నుంచి 15 శాతం రైతు కుటుంబాలకు అదనపు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. **ఇతర రంగాలకూ రుణాలు పెంచాలి** విద్య, గృహ రుణాల మంజూరులో బ్యాంకులు సానుకూలంగా వ్యవహరించాలని భట్టి విక్రమార్క సూచించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), మౌలిక సదుపాయాల రంగాలకు రుణాల పంపిణీని పెంచాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు అదనంగా రూ.2 లక్షల వరకు రుణాలు అందించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ నెల 19వ తేదీ నాటికి రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు బ్యాంకర్లు అవసరమైన సహకారం అందించాలని కోరారు. కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

416 గ్రామాల్లో భూ రీసర్వే పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

హక్కులు, కచ్చితమైన హద్దులు కల్పించడమేప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మంగళవారం సచివాలయంలో భూ రీసర్వే పురోగతిపై రెవెన్యూ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, రైతుల నుంచి వస్తున్న స్పందన, సాంకేతిక అంశాలు, సర్వే సిబ్బందికి ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చించారు. సర్వేలో పాల్గొంటున్న సిబ్బందితో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకున్నారు. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. **చిన్న తప్పిదానికీ తావివ్వొద్దు** భూ సర్వేలో జరిగే చిన్న పొరపాటు కూడా భవిష్యత్తులో పెద్ద భూ వివాదానికి కారణం కాకూడదని మంత్రి స్పష్టం చేశారు. సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో సర్వే ప్రారంభించే ముందు సంబంధిత రెవెన్యూ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని సూచించారు. రికార్డుల్లోని భూముల విస్తీర్ణం, యాజమాన్య హక్కులు, సరిహద్దులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలని తెలిపారు. **రైతులకు అభ్యంతరాల నమోదు అవకాశం** సర్వే పూర్తయిన వెంటనే సంబంధిత భూ యజమానులకు తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని మంత్రి ఆదేశించారు. సర్వేలో నమోదైన వివరాలను పరిశీలించుకునేందుకు, భూముల విస్తీర్ణం, హద్దుల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేసేందుకు తగిన అవకాశం కల్పించాలని చెప్పారు. రైతులు తెలిపే అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలన్నారు. సర్వే విధానం, నోటీసుల జారీ, అభ్యంతరాల నమోదు, పరిష్కారంపై గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. **భూదార్ కేటాయింపులు వేగవంతం చేయాలి** సర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపునిచ్చే భూదార్ నంబర్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని పొంగులేటి ఆదేశించారు. భూముల హక్కులు, విస్తీర్ణం, సరిహద్దులకు సంబంధించిన వివరాలతో స్పష్టమైన రికార్డులు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. భూ యజమానుల ప్రయోజనాలు, వారి అభిప్రాయాలు, సూచనలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. భూ యజమానులకు పూర్తి సంతృప్తి కలిగేలా సర్వే నిర్వహించడమే విజయానికి ప్రామాణికమని పేర్కొన్నారు.

13న బంగాళాఖాతంలో అల్పపీడనం

అమరావతి,నవంబర్ 10 : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ అల్పపీడనం వాయవ్య దిశగా పయనించి, తదుపరి 24 గంటల్లో మరింత బలపడి తీవ్ర అల్పపీ డనంగా మారే అవకాశముందని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. వాయవ్య ఉత్తర(ప్రదేశ్ నుంచి మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొంది. దీని ప్రభావంతో బుధవారం కోస్తాంధ్ర, యానాం, రాయల సీమ ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొనే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

చంద్రబాబు కేసులపై హైకోర్టు తీర్పు రిజర్వ్

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ వ్యాజ్యాలపై ఇరుపక్షాల వాదనలు పూర్తికావడంతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబుతో పాటు పలువురిపై ఇన్నర్ రింగ్ రోడ్డు, స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ గ్రిడ్, రాజధాని అసైన్డ్ భూములు, మద్యం విధానం, ఉచిత ఇసుక విధానాలకు సంబంధించి సీఐడీ కేసులు నమోదు చేసింది. వీటి దర్యాప్తును సీబీఐ, ఈడీకి బదిలీ చేయాలని కోరుతూ బాలగంగాధర తిలక్ 2024లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్కిల్ కేసును సీబీఐకి అప్పగించాలని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ కూడా మరో పిటిషన్ వేశారు. దర్యాప్తులో స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను తిరిగి ఇవ్వకుండా విజయవాడ ఏసీబీ కోర్టును ఆదేశించాలని అనుబంధ పిటిషన్ కూడా దాఖలైంది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

టర్కీ ఉక్కు కర్మాగారంలో ఘోర ప్రమాదం..

న్యూఢిల్లీ,నవంబర్ 10:
టర్కీలోని ఇజ్మీర్ ప్రావిన్స్ అలియాగా ప్రాంతంలో ఉన్న హబాస్ ఉక్కు కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 16 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో 13 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. కర్మాగారంలో మరమ్మతు పనులు జరుగుతున్న సమయంలో భారీ క్రేన్ కొలిమిపై పడటంతో పేలుడు సంభవించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. పేలుడు ధాటికి మంటలు వ్యాపించడంతో సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ ఘటనపై న్యాయ, పరిపాలనా విచారణకు ఆదేశించారు.

భారత్ సమ్మిట్‌కు
రాహుల్ గాంధీకి ఆహ్వానం

హైదరాబాద్,నవంబర్ 10 :
హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారత్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆహ్వానించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసిన ఆయన.. ఈ నెల 12 నుంచి 14 వరకు హైటెక్స్‌లో జరగనున్న మూడు రోజుల సదస్సు వివరాలను తెలియజేసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ఈ సదస్సుకు సుమారు 100 దేశాల ప్రతినిధులను ఆహ్వానించారు. దాదాపు 450 మంది ప్రముఖులు, కేంద్ర మంత్రులు, ఎంపీలు పాల్గొననున్నారు. అంతర్జాతీయ సంబంధాలు, దేశాల మధ్య సహకారం, ఆర్థికాభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. సదస్సులో ఏదో ఒక రోజు రాహుల్ గాంధీ పాల్గొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

శిక్షణార్థులకు అంతర్జాతీయ వసతి సదుపాయం

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్నేషనల్ హాస్టల్‌ను కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాల నుంచి శిక్షణ కోసం వచ్చే వారికి నాణ్యమైన వసతి సదుపాయాలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని అన్నారు. శిక్షణార్థులు వసతి సమస్యలపై ఆందోళన చెందకుండా, ప్రశాంతమైన వాతావరణంలో తమ విద్య, శిక్షణపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేలా ఈ హాస్టల్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వసతి సదుపాయాలను కల్పించడం అభినందనీయమన్నారు. జీఎస్ఐ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో శిక్షణ పొందేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఈ హాస్టల్ ఎంతో ప్రయోజనకరంగా ఉండనుంది. శిక్షణా సంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధి, నాణ్యమైన వసతి కల్పన ద్వారా శిక్షణార్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, జీఎస్ఐ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

12 నుంచి కొత్త పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

- **రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మందికి లబ్ధి**
- **18వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు.. పెండింగ్ దరఖాస్తుల పరిశీలనకు కలెక్టర్లకు ఆదేశాలు**

హైదరాబాద్,నవంబర్ 10 : తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా మంజూరైన చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ నెల 12 నుంచి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.5 లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య దేవరాజన్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి జాప్యం లేకుండా మంజూరు పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు సంబంధిత ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. **ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు** పింఛన్ల పంపిణీ కార్యక్రమాల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, దరఖాస్తుదారుల అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించాలని అధికారులకు సూచిం చారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలనను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా ఎంపికైన లబ్ధిదారుల్లో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులు తదితర వర్గాలకు చెందినవారు ఉన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్ల నగదును ఈ నెల

జవహర్ నగర్ అసైన్డ్ భూములపై అధికారుల ఆరా..?

- ఒక్క ఫిర్యాదుతో వెలుగులోకి కబ్జా వ్యవహారం
- కీలకంగా మారిన రెవిన్యూ రికార్డులు
- పట్టాల వెనుక ఉన్న కథ ఏమిటి
- ఆరా తీస్తున్న ఇంటిలిజెన్స్ నిఘా వర్గాలు

వెంకటాపూర్ రామప్ప నవంబర్ 10 (పీపుల్స్ న్యూస్)

జవహర్ నగర్ శివారులో 368, 341, 441 సర్వే నంబర్లలో ఉన్న సుమారు 50 ఎకరాల అసైన్డ్ భూమి వ్యవహారం ఇప్పుడు వెంకటాపూర్ మండలంలోనే కాకుండా ములుగు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది, జంగాలపల్లికి చెందిన ఓ వ్యక్తి ఆ భూమిని ఆక్రమించుకుని నకిలీ పట్టాలు పొందాడనే ఆరోపణలపై వచ్చిన కథనం తర్వాత రెవెన్యూ అధికారులు మంగళవారం విచారణను వేగవంతం చేశారు, ఈ వ్యవహారం వెలుగులోకి రావడానికి ప్రధాన కారణం ఎల్లారెడ్డిపల్లికి చెందిన భేతి సతీష్ యాదవ్ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో ఇచ్చిన వినతిపత్రమే, జవహర్ నగర్ భూమిని ఒక వ్యక్తి ఆక్రమించి ఇతరుల పేర్లతో పట్టాలు చేయించుకుని ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు పొందుతూ లబ్ధి పొందుతున్నాడని, సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో కోరారు, ఆయన ముందుకు రాకుంటే ఈ విషయం ఇంకా ఎవరికీ తెలిసేది కాదని గ్రామస్తులు చెబుతున్నారు, ప్రస్తుతం అధికారులు ఆ భూములు ప్రభుత్వ భూములా, అటవీ భూములా, అసైన్డ్ భూములా అనేది తేల్చేందుకు రికార్డులను లోతుగా పరిశీలిస్తున్నారు, పట్టాలు ఏ సంవత్సరంలో వచ్చాయి, ఏ అధికారి ఇచ్చారు, ఏ ఆధారంతో ఇచ్చారు, సర్వే నంబర్లలో ఏమైనా తేడాలు జరిగాయా, పత్రాల్లో ఏమైనా మార్పులు చేశారా అనేది చూస్తున్నారు, బినామీ పేర్లతో పట్టాలు, రైతుబంధు, బ్యాంకు రుణాలు తీసుకున్నారనే ఆరోపణలపై ఆరా తీస్తున్నారు, పట్టా పేర్లలో ఉన్న వారికి నిజంగా ఆ భూములతో సంబంధం ఉందా అనేది తేల్చేందుకు పాత పహాణీలు, మ్యాపులు, రిజిస్టర్లను పరిశీలిస్తున్నారు, ఒక్క వ్యక్తి ఇంత పెద్ద భూమిని తన పేరున చేసుకోవడం వెనుక ఎవరైనా ఉన్నారా అనే కోణంలో ఇంటెలిజెన్స్ అధికారులు కూడా సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది, రెవెన్యూలో గానీ, రాజకీయాల్లో గానీ ఎవరైనా సహకరించారా అనేది తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు, వారి నివేదిక తర్వాతే పై అధికారులు నిర్ణయం తీసుకుంటారని సమాచారం, మండల స్థాయి అధికారులు మాత్రమే చూస్తే సరిపోదని, జిల్లా కలెక్టర్, మంత్రి జోక్యం చేసుకుని జిల్లా స్థాయి నుంచి ప్రత్యేక విచారణ జరిపించాలని, కలెక్టర్ స్వయంగా రికార్డులు చూసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మంత్రి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు, గుంట భూమి కోసం సామాన్యుడు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుంటే 50 ఎకరాల భూమి ఒకరి చేతిలోకి ఎలా వెళ్లిందని, సామాన్యులకు నిబంధనలు చెబుతూ ఆక్రమణదారులకు పట్టాలు, రైతుబంధు, బ్యాంకు రుణాలు ఎలా అందుతున్నాయని, ఇది రెండు రకాల న్యాయమా అని జనం నిలదీస్తున్నారు, అక్రమ పట్టాలను రద్దు చేసి భూములను తిరిగి స్వాధీనం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు, అదే సమయంలో జవహర్ నగర్ చుట్టూ ఇంటిగ్రేటెడ్ స్కూలు, ఫామ్ ఆయిల్ మిల్లు, టోల్ ప్లాజా, ఎర్ర గట్టమ్మ దేవాలయం, హరిత హోటల్ వంటి అభివృద్ధి పనులు జరుగుతుండటంతో ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర కట్టడాలకు భూమి అవసరం పెరుగుతోందని, ఆక్రమణలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ పనులకు వాడుకుంటే ప్రైవేటు భూమి కొనాల్సిన అవసరం తగ్గి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని స్థానికులు, ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు, విచారణ పూర్తయి పట్టాలు రద్దయి భూములు ప్రభుత్వం చేతికి వస్తాయా, లేక మధ్యలోనే ఆగిపోతుందా అనేది ఇప్పుడు అందరూ ఎదురుచూస్తున్న పరిస్థితి.

మొగుళ్లపల్లిలో మద్యం వ్యాపారుల సిండికేట్ దందా

- రెండు వైన్స్ ఉంటే ఒక దానిలో విక్రయాలు, మరొక దానిలో బెల్ట్ షాప్ లకు విక్రయాలు
- రాత్రి 8 గంటలకు మూసివేస్తున్న వైనం
- చోద్యం చూస్తున్న అధికారులు
- ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరలకే మద్యం విక్రయించాలి
- బెల్ట్ షాపుల ద్వారా అధిక ధరలకు అమ్మకాలు నిలిపివేయాలి.
- మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ..










మొగుళ్ళపల్లి ప్రతినిధి నవంబర్ 10 (పీపుల్స్ న్యూస్)

మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఉన్న రెండు వైన్స్ షాప్ యాజమానులు కుమ్మక్కు అయ్యి వైన్ షాపులో మద్యం అధిక ధరలకు విక్రయించడంతో పాటు, బెల్ట్ షాపుల ద్వారా కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారని మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరలకే మద్యం విక్రయించాలని, మద్యం విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అదేవిధంగా వైన్ షాపులు ప్రభుత్వం నిర్దేశించిన సమయపాలనను పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరపకూడదని అన్నారు.ఒక వైన్స్ లో మధ్యం విక్రయాలు చేస్తూ, మరొక వైన్స్ లో కేవలం బెల్ట్ షాప్ లకు మద్యంఅధిక ధరలకు సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, అధిక ధరలకు కొనుగోలు చేసే సామాన్య ప్రజలు అధిక ధరలు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని సంబంధిత ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రామప్ప ఐలాండ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

టూరిజం నోడల్ అధికారి డా . ఏ ధర్మ నాయక్



తెలంగాణ ప్రభుత్వం
పర్యాటక శాఖ, ములుగు జిల్లా
పత్రిక ప్రకటన
Lr.No.75 /Mulugu/Tourism-WTD/2026, Dt.10-11-2026

రామప్ప ఐలాండ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి టూరిజం నోడల్ అధికారి డా . A ధర్మ నాయక్ గారు రామప్ప సరస్సు ఐలాండ్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని టూరిజం నోడల్ అధికారి ధర్మ నాయక్ సూచించారు.మంగళవారం రామప్ప సరస్సు ఐలాండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణాల పురోగతిని సమీక్షించి, పనుల నాణ్యతను తనిఖీ చేశారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టూరిజం ఏఈ విజయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో టూరిజం ఏఈ విజయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టూరిజం నోడల్ అధికారి
ములుగు జిల్లా








వెంకటాపూర్ రామప్ప నవంబర్ 10 (పీపుల్స్ న్యూస్)

రామప్ప సరస్సు ఐలాండ్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని టూరిజం నోడల్ అధికారి ధర్మ నాయక్ సూచించారు. మంగళవారం రామప్ప సరస్సు ఐలాండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణాల పురోగతిని సమీక్షించి, పనుల నాణ్యతను తనిఖీ చేశారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టూరిజం ఏఈ విజయ్, టూరిజం గైడ్ విజయ్ కుమార్, హరిత హోటల్ స్టాఫ్ రాకేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.టూరిజం నోడల్ అధికారిములుగు జిల్లా

వినియోగదారులపై ట్రూ అప్ ఛార్జీల భారం - ఆ అదనపు బిల్లులు ఎవరు కట్టాలి?



హైదరాబాద్ :విద్యుత్తు సంస్థ మోపుతున్న 'ట్రూ ఆప్' ఛార్జీలతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. అసలే ఎల్?నినో కారణంగా ఉక్కపోతలతో ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు ఎక్కువ విద్యుత్? బిల్లులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్న వారికి, ఈ ఛార్జీలు మరింత భారంగా మారాయి. నెలవారీ బిల్లులు తడిసి మోపెడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్తు కొనుగోలు, సరఫరా ఖర్చులు పెరిగినప్పుడు, ఆ లోటును భర్తీ చేసుకోవడానికి వీలుగా అదనంగా వసూలు చేసుకొనేందుకు విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్?సీ) డిస్కమ్?లకు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఉత్తర తెలంగాణ విద్యుత్? పంపిణీ సంస్థ (ం+పూణజూ) ?ఈ నెల నుంచి 26 నెలలపాటు ఈ ఛార్జీలను వసూలు చేయనుంది. ప్రస్తుతం అద్దె ఇళ్లలో, కొన్ని వాణిజ్య భవనాల్లో 'ట్రూఅప్'? ఛార్జీలు ఎవరు చెల్లించాలన్న విషయమై పెద్ద చర్చ నడుస్తోంది.ట్రూ అప్? చెల్లింపులపై వివాదాలు2022-23 సంవత్సరానికి సంబంధించి సరాసరి నెలవారీ వినియోగ ఛార్జీలు కొందరికి సాధారణంగా, మరికొందరికి భారీగా నమోదవుతున్నాయి. విద్యుత్తు వినియోగదారుల్లో చాలా మంది అద్దెకు ఇళ్లు, వాణిజ్య దుకాణాలు తీసుకున్నవారు ఉన్నారు. పరిశ్రమల లీజుదారులూ ఉన్నారు. ఉద్యోగ, ఉపాధి అవసరాల నిమిత్తం చాలా మంది ఇళ్లు మారుతున్నారు. వ్యాపార అభివృద్ధికి చేరే చోటకు వెళ్లడం, దివాలా తీయడం వంటి కారణాలతో అద్దె వాణిజ్య భవనాలను ఖాళీ చేస్తుంటారు. ఇలాంటి వాటికి సంబంధించి ట్రూఅప్? ఛార్జీలు ఎవరు చెల్లించాలనే దానిపై వివాదాలు ప్రారంభమయ్యాయి. కొద్ది మొత్తంలో వచ్చిన వాటిని పట్టించుకోకున్నా రూ.వందలు, రూ.వేలల్లో వచ్చిన బిల్లులపై మీరంటే, మీరు చెల్లించాలని యజమానులు, అద్దెకున్నవారు వాదనలకు దిగుతున్నారు. అయితే ఈ భారం ఎవరు మోయాలనే సందిగ్ధం చాలా చోట్లే ఉంది.అసలు ట్రూ అప్ అంటే ఏంటి?2022-23 సంవత్సరంలో సరాసరి నెలవారీ విద్యుత్తు వినియోగంపై యూనిట్?కు 30 పైసల చొప్పున 100 యూనిట్లకు రూ.30 వసూలు చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ ఏడాది నవంబరు నుంచి (అక్టోబరు వినియోగానికి సంబంధించిన) ట్రూఅప్? పేరుతో అదనపు ఛార్జీలు విధిస్తున్నారు. గతంలో అదనపు వినియోగ డిపాజిట్? వసూలు చేసినప్పుడు కూడా ఇలాగే చర్చ జరిగింది. అప్పుడు భవన యజమానులే వీటిని చెల్లించాని విద్యుత్? అధికారులు చెబుతున్నారుడిసెంబరు నుంచి అదనపు ఛార్జీలుఈ నవంబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు ట్రూఅప్? ఛార్జీలు వసూలు చేసేందుకు సంస్థ నిర్ణయించింది. నవంబర్?లో యూనిట్?పై 30 పైసల చొప్పున మోపడంతో వినియోగదారులపై అదనపు భారం పడింది. డిసెంబర్? నుంచి యూనిట్?కు 50 పైసల చొప్పున అదనంగా వసూలు చేయనున్నారు. ట్రూఅప్? ఛార్జీలంటే కేవలం ఛార్జీలు పెంచడమేనని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, అది నిజం కాదని అధికారులు పేర్కొంటున్నారు.ట్రూ అప్? ఛార్జీలు ఎందుకు?2022-23 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్తు సరఫరా సంస్థలు (డిస్కంలు) విద్యుదుత్పత్తికి, కొనుగోళ్లకు చేసిన ఖర్చులకు వచ్చిన ఆదాయానికి మధ్య వ్యత్యాసం ఉంది. ఆ నష్టాన్ని వినియోగదారుల నుంచి వసూలు చేయడాన్నే ట్రూ అప్? ఛార్జీ అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే డిస్కంలకు జరిగిన ఆర్థిక నష్టాన్ని లేదా అదనపు వ్యయాన్ని విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) అనుమతితో వినిల నెలవారీ బిల్లులతోపాటు అదనంగా వసూలు చేయడం.

ఎన్ని అడ్డంకులు వచ్చినా తగ్గేదేలే - ఈ మల్టీ టాలెంటెడ్ గంగవ్వకు సలాం!



హైదరాబాద్ :మనిషి పుట్టుక నుంచి చావు వరకు సమస్యల వలయంలో ఈదుతూనే ఉంటాడు. అలాగని ఓటమిని మాత్రం అంగీకరించడు. ఎందుకంటే తనలో ఉన్న కసి అతనిని అలా మార్చేస్తుంది. పరీక్షలో ఫెయిల్ అయితేనో, కొలువుల వేటలో వెనకబడితేనో కుంగిపోయే వారు కూడా అనేక మందే ఉంటారు. కానీ ఆ యువతి మాత్రం తన జీవన పయనంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తలవంచలేదు. పనినే శ్వాసగా, శ్రమనే జీవితానికి ఊపిరిగా భావించింది. పురుషులకు తక్కువ కాదు అనేటట్టుగా పనులు చేస్తూ మల్టీ టాలెంటెడ్ అనే పేరుగాంచింది.కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం సజ్జన్‌పల్లి గ్రామానికి చెందిన పుట్టి నాగయ్య, పుట్టి సాలవ్వ దంపతులకు రెండో సంతానంగా గంగవ్వ జన్మించింది. తల్లిదండ్రులు తనని కష్టపడి చదివించారు. వారి కలలను నెరవేర్చాలన్న సంకల్పంతో గంగవ్వ ప్రతీ రోజు సైకిల్‌పై వేరే ఊరైన శట్పల్లి సంగారెడ్డికి వెళ్లి పదో తరగతిని విజయవంతంగా పూర్తిచేసింది.రూ.2500 వేతనంతో 2018లో మల్టీ పర్పస్ వర్కర్‌గా అనంతరం లింగంపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని ఇంటర్?లో చేరారు. అదే సమయంలో అంటే తండ్రి నాగయ్య మరణించారు. అప్పటికే తల్లి సాలవ్వ వృద్ధురాలు కావడంతో కుటుంబ పోషణలో గంగవ్వకు ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో గంగవ్వ చదువుకు ఫుల్? స్టాప్? పెట్టారు. అనంతరం సజ్జన్‌పల్లి గ్రామ పంచాయతీలో రూ.2500 వేతనంతో 2018లో మల్టీ పర్పస్ వర్కర్‌గా చేరారు. అప్పటి నుంచి కరెంట్? లైట్లు చెడిపోతే స్తంభం ఎక్కి కొత్తవి బిగించే పనులు కూడా చేస్తున్నారు.దీంతోపాటు గ్రామంలో చెత్త సేకరణ కోసం ట్రాక్టరును నడుపుతున్న గంగవ్వ, కాలువలను కూడా శుభ్రం చేస్తున్నారు. ఇలా ఒకటేమిటీ మల్టీపర్పస్ కార్మికురాలిగా విధుల్లో పురుషులతో సమానంగా ఎన్నో పనులు చేస్తూ స్థానికులు, పరిసర గ్రామాల వారితోనూ వారెవ్వ అనిపించుకుంటున్నారు. గంగవ్వ తల్లి సాలవ్వ ఏడాది క్రితం ప్రాణాలు విడిచారు. అయినా కుంగిపోకుండా తన బాధ్యతను మరవకుండా ముందుకు సాగుతూ తన అన్న కొడుకును ఆమెనే చదివించారు. ఆ యువకుడు ఆర్మీలో చేరేందుకు ముఖ్య కారకురాలయ్యారు.

పగలు భానుడి భగభగ - రాత్రి తీవ్రమైన చలి - రానున్న రోజుల్లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయంటే?



హైదరాబాద్ :రాష్ట్రంలో పగటిపూట భానుడు ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తుంటే, రాత్రిపూట చలి పంజా విసురుతోంది. సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలకుపైగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు హైదరాబాద్ వాతావరణశాఖ అధికారి శ్రీనివాస్?రావు తెలిపారు. అలాగే సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలమేర కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్?నగర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందన్నారు. అలాగే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలితీవ్రత ఎక్కువగా ఉంటుందంటున్న వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్?రావుతో ముఖాముఖి.పగటిపూట గరిష్ఠ ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. రాత్రి సమయాల్లో చలి కూడా అధికంగా ఉంటోంది. దీనికి కారణం ఏంటి?ఈ సమయంలో పగటిపూట, రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గాలి. కానీ పగటిపూట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకు కొన్ని ప్రాంతాల్లో అధికంగా నమోదవుతున్నాయి. దీనికి ముఖ్య కారణం ఎల్?నినో అనే చెప్పొచ్చు. ఎల్?నినో ఇప్పుడు తీవ్ర దశలో ఉంది. రానున్న రెండు నెలలు కూడా ఇదే తీవ్రత కొనసాగవచ్చు. ఈ క్రమంలో భూమి పగటిపూట గ్రహించిన వేడినంతా రాత్రి సమయాల్లో తిరిగి ఆకాశానికి పంపిస్తుంది. దానివల్ల రాత్రి సమయాల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 వరకు సాధారణం కంటే తక్కువ నమోదవుతున్నాయి.రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఏ జిల్లాల్లో ఉంది? ఏ మేరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి సాధారణంగా ఎండలు రాయలసీమకు ఆనుకుని ఉన్న మహబూబ్?నగర్? ప్రాంతంలో ఉంటాయి. అలాగే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంలోనూ అధికంగానే ఉంటాయి. ఆదిలాబాద్?లోనూ అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం ఉంది. మహబూబ్?నగర్?లో దాదాపు 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది, ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం.కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఏ జిల్లాల్లో నమోదవుతున్నాయి?కనిష్ఠ ఉష్ణోగ్రతలు ప్రస్తుతం 14 నుంచి 20 డిగ్రీల మధ్యలో ఉన్నాయి. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కుమురం భీం జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. హైదరాబాద్ నగరంలో 17 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి.చలి తీవ్రత ఎక్కువగా ఏ జిల్లాల్లో ఉంది? రాబోయే రోజుల్లో ఎలా ఉండనుంది?చలి తీవ్రత ఎప్పుడూ అడవి ప్రాంతంలో ఉన్న ఆదిలాబాద్?, మంచిర్యాల, కుమురం భీం వంటి ప్రాంతాల్లో అధికంగా ఉంటుంది. ఇక భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మంలో అయితే రాత్రి సమయాల్లో మరీ తక్కువ ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం లేదు. హైదరాబాద్? నగరంలో సమశీతోష్ణ స్థితిలో వాతావరణం ఉంటుంది. దానివల్ల ఆదిలాబాద్?, మంచిర్యాలలో ఉండేంత చలి ఉండదు.

పాపం రైతన్న - ఆరుగాలం కష్టపడి సంపాదించినదంతా 6 నిమిషాల్లో ఊడ్చేశారు



హైదరాబాద్ :విశ్రాంత ఉద్యోగులను డిజిటల్ అరెస్ట్ పేరిట భయపెట్టి ఖాతాలు ఖాళీ చేయడం, బాగా డబ్బులున్న వృద్ధుల ఖాతాలు వెతికి షేర్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరిట మోసం చేయడం, ఆస్తులున్న కుటుంబాలు, బ్యాంకు బ్యాలెన్స్ ఎక్కువ ఉన్న ఖాతాలు గుర్తించి ఈడీ, సీబీఐ అధికారుల పేరిట బెదిరించి డబ్బులు గుంజడం. ఇవీ ఇప్పటి వరకు సైబర్ నేరగాళ్లు చేస్తున్న నేరాలు.తప్పులు చేసేవాడికి కూడా కాస్త నీతి, న్యాయంతో పాటు జాలి, దయ ఉంటాయంటారు. అందుకే ఇప్పటి వరకు సైబర్ నేరగాళ్లు పేదల జోలికి పెద్దగా రాలేదనే చెప్పాలి. కానీ ఇప్పుడు వాళ్లు కూడా మరింత దిగజారుతున్నారు. పాపపుణ్యం అన్న తేడా లేకుండా చివరకు రైతులను కూడా వదలడం లేదు. ఆరుగాలం కష్టపడి సంపాదించిన సొత్తు మొత్తం ఆరు నిమిషాల్లోనే ఊడ్చేశారు.లింక్? ఓపెన్? చేసి వివరాలు నమోదు చేయగానేఫోన్ చూసుకుంటున్న రైతుకు స్క్రీన్‌పై ఓ మెసేజ్ కనిపించింది. ఆర్టీఏ చలాన్? పెండింగ్ అని అందులో ఉంది. 'వెంటనే కట్టేయండి - లేకుంటే మీరు ఇబ్బందుల్లో పడతారు' అని ఓ హెచ్చరిక వచ్చింది. ఆ మెసేజ్ చూసి గాబరాపడిన రైతు వెంటనే వాళ్లు పంపిన లింక్ ఓపెన్ చేసి అందులో ఉన్నట్లుగా ఆధార్, అడ్రస్, ఫోన్ నెంబర్ అన్నీ అప్‌డేట్ చేశాడు. అంతే క్షణాల్లో రైతు ఖాతాలో సొమ్మంతా ఖాళీ అయ్యింది. వరుసపెట్టి వచ్చిన మెసేజ్‌లు చూసి లబోదిబోమంటూ బ్యాంకుకు వెళ్లాడు. వాళ్లు కూడా చేతులెత్తేయడంతో పోలీసుల వద్దకు పరుగులు తీశాడు. అసలు ఆర్టీఏ చలానా కడితే ఖాతా ఎలా ఖాళీ అయ్యింది? అసలు రైతు ఖాతాకు ఆ మెసేజ్ పంపింది ఎవరనే విషయాన్ని ఇప్పుడు చూద్దాం.బ్యాంకులో డబ్బు జమనిజామాబాద్ జిల్లా ఆలూరుకు చెందిన బంజ అంబేద్కర్ 4 రోజుల క్రితం పండించిన ధాన్యం విక్రయించాడు. ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పంట డబ్బులు చేతికి రాగానే అతని కళ్లు ఆనందంతో మెరిసిపోయాయి. ఇంట్లో ఉంటే దొంగలు పడి ఎత్తుకెళ్తారన్న భయంతో రూ.5 లక్షల 10 వేలను తీసుకెళ్లి బ్యాంకులో జమ చేసి నిశ్చింతగా ఉన్నాడు.అయితే అంబేద్కర్ సెల్‌కు ఓ వాట్సప్ మెసేజ్ వచ్చింది. మీ ఆర్టీఏ ఈ-చలానా పెండింగ్‌లో ఉందని, వెంటనే క్లియర్ చేసుకోవాలని అందులో ఉంది. ఇదేదో ప్రభుత్వ శాఖకు సంబంధించిన మెసేజ్‌లా ఉందని భావించి వెంటనే ఆ లింక్ ఓపెన్ చేశాడు. అంతే క్షణాల్లో అతనికి దిమ్మతిరిగే షాక్ తగిలింది.కంగారుగా బ్యాంక్? వద్దకు బాధితుడుఒక్కసారిగా అతని ఖాతా నుంచి రూ.లక్షన్నర నగదు విత్‌డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. 'ఇదేంటి నేను ఇక్కడే ఉండగా, నా ఖాతా నుంచి సొమ్ములు ఎవరు తీశారని ఆలోచిస్తుండగానే' మరో రూ.లక్షా 64 వేలు విత్‌డ్రా అయ్యాయి. దీంతో కంగారుపడిన అంబేద్కర్ బ్యాంకు వద్దకు పరుగు తీశాడు. అక్కడికి చేరుకునేలోపు మిగిలిన డబ్బులు మొత్తం కలిపి రూ.5 లక్షల 10 వేలు నేరగాళ్లు కొట్టేశారు. అప్పటికి గానీ అంబేద్కర్‌కు అసలు విషయం అర్థం కాలేదు. తాను ఓపెన్ చేసిన లింక్ సైబర్ నేరగాళ్లు పంపించిందని. బ్యాంకు అధికారులను అడిగినా తాము ఏమీ చేయలేమని చెప్పడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించాడు."వాట్సప్?లో ఆర్టీవోకు సంబంధించిన మెసేజ్? వచ్చింది. ఆ మెసేజ్? చూసి నాకు ఎక్కడ చలాన్? వచ్చిందోనని భయపడ్డాను. అలా నేను అనుకోకుండా దానిని ఓపెన్? చేశాను. ఓపెన్? చేసిన 1, 2 గంటల్లోనే నా ఖాతా నుంచి రూ.5 లక్షల 10 వేలు విత్?డ్రా అయ్యాయి. నేను వెంటనే బ్యాంక్? దగ్గరకు వచ్చాను. మోసపోయానన్న విషయం తెలిసి బ్యాంక్? నుంచి స్టేట్?మెంట్? తీసుకుని వెంటనే ఆర్మూర్? పోలీస్? స్టేషన్?కు వచ్చాను. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అవి వట్ల అమ్ముకున్న పైసలు. ఎంతో కష్టపడి సంపాదించుకున్నాను. అధికారులు వెంటనే వాటిని నాకు రీఫండ్? చేయించాలని మనవి చేసుకుంటున్నాను" - అంబేద్కర్, బాధితుడుపోలీసుల హెచ్చరికలురైతు ఖాతా నుంచి డబ్బులు కొట్టేయడం స్థానికంగా తీవ్ర ర్చనీయాంశమైంది. మిగిలిన రైతులు సైతం చాలా భయపడుతున్నారు. తెలియని నెంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. ఎలాంటి అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. బ్యాంకు వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు.

దుండిగల్--59లో బిల్డర్ల రాజ్యం..

అధికారులది బానిసత్వమా?

- అక్రమ సెల్లార్ల సామ్రాజ్యం.. టౌన్‌ప్లానింగ్ శాఖ నిద్రపోతోందా?
- బిల్డర్ల ముందు బలహీనపడిన చట్టం.. అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి?
- నిర్మాణాలు దూసుకెళ్తున్నా.. చర్యలు తీసుకునే దమ్ము లేదా?
- దుండిగల్‌లో అక్రమ నిర్మాణాల జాతర.. చోద్యం చూస్తున్న అధికారులు!
- సెల్లార్ల పేరుతో దందా.. నిబంధనలకు బహిరంగ తూట్లు!
- బిల్డర్లకు అండగా టౌన్‌ప్లానింగ్? సర్కిల్--59లో ఏం జరుగుతోంది?
- అధికారుల కార్యాలయాల్లో ఫైళ్లు.. క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలా?
- అనుమతులు ఒకలా.. నిర్మాణాలు మరోలా? సర్కిల్--59పై విచారణ ఏదీ?
- అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ? అధికారుల బాధ్యత ఏమైంది?



కుత్బుల్లాపూర్, నవంబర్ 10 (పీపుల్స్ న్యూస్):
దుండిగల్ సర్కిల్--59 పరిధిలో టౌన్‌ప్లానింగ్ నిబంధనలు అమలవుతున్నాయా? లేక నిర్మాణదారుల ఇష్టారాజ్యమే కొనసాగుతోందా? అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు ఎక్కడున్నారు? క్షేత్రస్థాయిలో సెల్లార్ల తవ్వకాలు, కమర్షియల్ భవనాల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు వినిపిస్తున్నా సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్మాణదారుల వేగానికి ప్రభుత్వ యంత్రాంగం అడ్డుకట్ట వేయలేకపోతోందా? లేక చర్యలు తీసుకోవడంలో ఉద్దేశపూర్వక జాప్యం జరుగుతోందా?

బిల్డర్ల ఇష్టారాజ్యం.. అధికారుల పర్యవేక్షణ ఏది?

సెల్లార్ల తవ్వకాలు, భారీ కమర్షియల్ భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో క్షేత్రస్థాయి పర్యవేక్షణపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మంజూరైన భవన నిర్మాణ అనుమతులు ఏమిటి? ఆమోదించిన ప్లాన్ల ప్రకారమే పనులు జరుగుతున్నాయా? సెల్లార్లను పార్కింగ్ అవసరాలకే వినియోగిస్తున్నారా? లేక వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధం చేస్తున్నారా? సెట్‌బ్యాక్‌లు, నిర్మాణ విస్తీర్ణం, భవన ఎత్తు వంటి నిబంధనలు పాటిస్తున్నారా? ఈ అంశాలపై అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయన్న ఆరోపణలకుసంబంధితశాఖ సమాధానం చెప్పాలి.

సెక్షన్ ఆఫీసర్ నుంచి ఏసీపీ వరకు.. బాధ్యత ఎవరిది?

క్షేత్రస్థాయిలో నిర్మాణాలను పర్యవేక్షించాల్సిన సెక్షన్ ఆఫీసర్ విధులు ఏమయ్యాయి? అక్రమ నిర్మాణాలను గుర్తించి చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాల్సిన ఏసీపీ బాధ్యత ఏమిటి? నిర్మాణాలు జరుగుతున్న సమయంలోనే



పరిశీలించి ఉల్లంఘనలను అడ్డుకునే అవకాశం ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు కనిపించడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నిర్మాణాలు పూర్తయ్యాక నోటీసులు జారీ చేయడం, కూల్చివేతల పేరుతో హడావుడి చేయడం మాత్రమే అధికారుల పనితీరుగా మిగిలిపోకూడదు. నిర్మాణ దశలోనే పర్యవేక్షణ ఎందుకు ఉండటం లేదో ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలి.

ముడుపుల ఆరోపణలు.. విచారణకు సిద్ధమా?

దుండిగల్ సర్కిల్--59 పరిధిలో కొందరు నిర్మాణదారులకు అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో జాప్యం వెనుక ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి వాస్తవాలు అధికారిక విచారణలోనే తేలాల్సి ఉంది. నిర్మాణ అనుమతుల ఫైళ్లు, తనిఖీ నివేదికలు, నోటీసులు, తదుపరి చర్యల రికార్డులను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ముడుపుల ఆరోపణలపై ఉన్నతాధికారులు స్వతంత్రవిచారణ జరిపించడానికి సిద్ధంగా ఉన్నారా?

సామాన్యుడికి నిబంధనలు.. బడా బిల్డర్లకు మినహాయింపులా?

సామాన్యులు చిన్నపాటి నిర్మాణాలు చేపట్టినా నిబంధనల పేరుతో నోటీసులు జారీ చేసే అధికారులు, భారీ కమర్షియల్ నిర్మాణాల విషయంలో మాత్రం ఎందుకు ఆలస్యం చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చట్టం అందరికీ సమానంగా వర్తించాలి. సామాన్యుడికి ఒక న్యాయం, పెద్ద నిర్మాణదారులకు మరో న్యాయం అన్న భావన ప్రజల్లో కలగడం ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. అనుమతులు లేకుండా లేదా ఆమోదిత ప్రణాళికలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నట్లు తేలితే ఎలాంటి మినహాయింపులు లేకుండా చర్యలు తీసుకోవాలి.

అక్రమాలకు అడ్డుకట్ట వేయరా? నిర్మాణాలు





పూర్తయ్యే వరకు వేచి చూస్తారా?

నిర్మాణాలు జరుగుతున్న సమయంలోనే అధికారులు స్పందించకపోతే భవిష్యత్తులో వాటిని సరిదిద్దడం మరింత క్లిష్టంగా మారే ప్రమాదం ఉంది. ముఖ్యంగా సెల్లార్లు, పార్కింగ్ స్థలాలు, సెట్‌బ్యాక్‌లు, అగ్నిమాపక భద్రత, వాణిజ్య వినియోగం వంటి అంశాల్లో నిబంధనల ఉల్లంఘనలు జరిగితే ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. అందువల్ల క్షేత్రస్థాయిలో తక్షణ తనిఖీలు చేపట్టి, ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

ఉన్నతాధికారులారా.. సమాధానం చెప్పాల్సిందే!

దుండిగల్ సర్కిల్--59 పరిధిలోని అనుమానాస్పద నిర్మాణాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. మంజూరైన అనుమతులు, ఆమోదిత నిర్మాణ ప్రణాళికలు, క్షేత్రస్థాయి పరిస్థితులను పోల్చి సమగ్ర విచారణ చేపట్టాలి. అక్రమ నిర్మాణాలకు ఎవరి సహకారం ఉందన్న ఆరోపణలపైనా నిష్పక్షపాతంగా విచారణ జరగాలి. విధుల్లో నిర్లక్ష్యం లేదా అక్రమాలకు సహకారం ఉన్నట్లు ఆధారాలతో తేలితే సంబంధిత అధికారులపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.బిల్డర్ల కనుసైగలకే అధికారులు పనిచేస్తున్నారా? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం ఎందుకు మౌనంగా ఉంది? ముడుపుల ఆరోపణల్లో వాస్తవమెంత? సర్కిల్--59లో నిర్మాణ అనుమతుల అమలుపై ఉన్నతాధికారులు ఎప్పుడు సమీక్ష నిర్వహిస్తారు? ప్రభుత్వ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు. ప్రజల భద్రత, పట్టణ ప్రణాళిక, చట్టబద్ధ నిర్మాణాల పరిరక్షణ అధికారుల ప్రాథమిక బాధ్యత. దుండిగల్ సర్కిల్--59లో వినిపిస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి వాస్తవాలను ప్రజల ముందుంచుతారా? లేక మరోసారి మౌనాన్నే సమాధానంగా ఇస్తారా? ప్రజలు ఎదురుచూస్తున్న సమాధానం ఇదే!

భరోసా సెంటర్ ప్రారంభించడం సంతోషంగా ఉంది: సీవీ ఆనంద్

హైదరాబాద్: హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో భరోసా సెంటర్ ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. సోమవారం గచ్చిబౌలిలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి భరోసా సెంటర్‌ను డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరోసా సెంటర్ భవన నిర్మాణం పూర్తి కావడంలో రహేజా గ్రూప్ డైరెక్టర్ శ్రవణ్ కృషి అభినందనీయమని చెప్పారు. ఆ భవన నిర్మాణం కోసం ఆయన రూ.3.5 కోట్ల ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. దేశంలోనే ఇలాంటి సమగ్ర సేవల కేంద్రం మరెక్కడా లేదన్నారు.



మహిళలకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే గొడుగు కింద పనిచేసేలా భరోసా సెంటర్ ఏర్పాటు చేశారని వెల్లడించారు. ఒకేచోట మెడికల్ సేవలు, కౌన్సెలింగ్, న్యాయ సలహాలు, పోలీసుల దర్యాప్తు విభాగాలు అందుబాటులో ఉంటాయని వివరించారు. దేశానికి, రాష్ట్రానికి భరోసా కేంద్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కొత్త ఆలోచనలు స్వాగతిస్తాం

అక్రమ నిర్మాణాలకు అధికారులే అండనా? ఫిర్యాదును క్లోజ్ చేసి బిల్డర్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారా?

- సైట్ విజిట్ పేరుతో తూతూమంత్రం.. సరిత సేన్ క్లోజ్ చేసిన ఫిర్యాదులో అసలు మర్మమేమిటి?
- బిల్డర్‌కు భరోసా.. ఫిర్యాదుదారుడికి నిరాశ! సర్కిల్--57 టౌన్‌ప్లానింగ్ తీరుపై తీవ్ర విమర్శలు!
- మై క్యూర్ ఫిర్యాదుకు మంగళం.. అక్రమ నిర్మాణాలకు రాచబాటా?
- సరిత సేన్ సైట్ విజిట్ చేశారా? లేక ఫిర్యాదు క్లోజ్ చేయడమే లక్ష్యమా?
- ఫిర్యాదు క్లోజ్ చేస్తే అక్రమాలు సక్రమమవుతాయా? సర్కిల్--57లో ఇదేం న్యాయం?
- బిల్డర్ నిర్మాణానికి అడ్డుకట్ట ఏది? అధికారుల తనిఖీలు కాగితాలకే పరిమితమా?
- ప్రజల ఫిర్యాదులు చెత్తబుట్టలోనా? నిర్మాణదారుడి ప్రయోజనాలే అధికారులకు ముఖ్యమా?
- టౌన్‌ప్లానింగ్ శాఖలో బాధ్యతలకు తాళం.. బిల్డర్ నిర్మాణాలకు అడ్డూ అదుపూ లేదా?
- సైట్ విజిట్ చేసి క్లోజ్.. ఉల్లంఘనలు కనిపించలేదా? కనిపించినా పట్టించుకోలేదా?





కుత్బుల్లాపూర్, నవంబర్ 10 (పీపుల్స్ న్యూస్):

ప్రభుత్వ నిబంధనలు బిల్డర్లకు వర్తించవా? సామాన్యుడు చిన్న నిర్మాణం చేపట్టినా నిబంధనల పేరుతో ప్రశ్నించే టౌన్‌ప్లానింగ్ అధికారులు.. భారీ నిర్మాణాల విషయంలో మాత్రం ఎందుకు మౌనం వహిస్తున్నారు? అక్రమ సెల్లార్ నిర్మాణాలు, కమర్షియల్ భవనాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం ఫిర్యాదులనే క్లోజ్ చేస్తూ చేతులు దులుపుకుంటోందా? గాజులరామారం సర్కిల్--57 పరిధిలోని ఉషోదయ కాలనీ, చిత్తారమ్మ ఆలయం సమీపంలో, ట్రెండ్స్ ఎదురుగా ఉన్న ప్లాట్లు 75, 76 వద్ద జరుగుతున్న నిర్మాణాలపై ఇప్పుడు ఇలాంటి ప్రశ్నలే స్థానికంగా వినిపిస్తున్నాయి.అక్రమ సెల్లార్ నిర్మాణం, కమర్షియల్ భవన నిర్మాణంపై అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? అనుమతులు ఉంటే ఏ ప్రయోజనం కోసం మంజూరు చేశారు? నివాస భవనానికి అనుమతి తీసుకుని వాణిజ్య భవనంగా నిర్మిస్తున్నారా? సెల్లార్‌కు అనుమతి ఉందా? పార్కింగ్ పేరుతో వేరే ప్రయోజనాలకు వినియోగించనున్నారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

మై క్యూర్ ఫిర్యాదుపై సైట్ విజిట్.. చివరకు క్లోజ్!

నిర్మాణాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మై క్యూర్ ఆన్‌లైన్ ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం ఏమిటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఫిర్యాదుపై టౌన్‌ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ సరిత సేన్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదును క్లోజ్ చేసినట్లు తెలుస్తోంది. అయితే అసలు తనిఖీలో ఏం గుర్తించారు? నిర్మాణ అనుమతులను పరిశీలించారా? ఆమోదిత ప్లాన్‌తో క్షేత్రస్థాయి నిర్మాణాలను పోల్చి చూశారా? సెల్లార్, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, వాణిజ్య వినియోగంపై సమగ్రంగా పరిశీలించారా? ఉల్లంఘనలు లేవని నిర్ధారించిన ఆధారాలేమిటి?సైట్ విజిట్ చేశామని చెప్పడం ఫిర్యాదు పరిష్కారమైనట్లు ఎలా అవుతుంది? ఫిర్యాదుదారుడికి వాస్తవ పరిస్థితిని వివరించారా? తనిఖీ నివేదికను అందించారా? ఫిర్యాదును క్లోజ్ చేయడానికి పేర్కొన్న కారణాలేమిటి? ఈ ప్రశ్నలకు సరిత సేన్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఫిర్యాదును మూసివేయడం కంటే నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో నిర్ధారించడం అధికారుల అసలు విధి కాదా?

అక్రమ సెల్లార్.. కమర్షియల్ భవనం.. అనుమతులు ఎక్కడ?

ప్లాట్లు 75, 76 వద్ద జరుగుతున్న నిర్మాణాలకు సంబంధించి అనుమతుల పత్రాలు, ఆమోదిత భవన ప్రణాళిక, అనుమతించిన అంతస్తులు, సెల్లార్ నిర్మాణానికి ఇచ్చిన అనుమతి, పార్కింగ్ ఏర్పాట్లు, సెట్‌బ్యాక్‌ల వివరాలను అధికారులు బహిర్గతం చేయాలి. నివాస భవనానికి అనుమతులు తీసుకుని వాణిజ్య అవసరాలకు అనుగుణంగా నిర్మాణం చేపడుతున్నారన్న ఆరోపణల్లో వాస్తవమెంత? నిర్మాణం అనుమతులకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎవరిపై ఉంది?నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నట్లు తేలితే నోటీసులు జారీ చేయడం, పనులు నిలిపివేయడం, చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత. కానీ నిర్మాణం వేగంగా సాగుతుంటే తనిఖీలు, ఫిర్యాదుల పరిష్కారం మాత్రం కాగితాలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు ఎందుకు వస్తున్నాయి?

బిల్డర్ ఇష్టమే చట్టమా? అధికారుల అధికారాలు ఎక్కడ?

సామాన్య ప్రజలు ఇంటి నిర్మాణం చేపట్టినప్పుడు అనుమతుల పేరుతో ఎన్నో ప్రశ్నలు ఎదుర్కోవాల్సి వస్తుంది. మరి భారీ కమర్షియల్ నిర్మాణాల విషయంలో అదే నిబంధనలు ఎందుకు కఠినంగా అమలుకావడం లేదు? బిల్డర్ నిర్మాణం కొనసాగించుకుంటూ పోతుంటే అధికారులు ప్రేక్షకపాత్ర పోషించాలా? ప్రజలు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోతే ఇక నిబంధనల అమలు ఎక్కడున్నట్లు?అధికారుల నిర్లక్ష్యమా? పర్యవేక్షణ లోపమా? లేక తనిఖీల్లోనే ఏదైనా తేడా ఉందా? అనే అనుమానాలకు సమాధానం రావాల్సి ఉంది.

అధికారుల సహకారం, ముడుపుల వ్యవహారంపై స్థానికంగా ఏవైనా ఆరోపణలు ఉంటే వాటిపైనా ఉన్నతాధికారులు ఆధారాలతో నిష్పక్షపాత విచారణ జరిపించాలి. ఆరోపణలు నిజమని నిర్ధారణ కాకముందే ఎవరినీ దోషిగా ప్రకటించలేం. అయితే ప్రజల్లో తలెత్తుతున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మాత్రం అధికారులదే.

సరిత సేన్ గారూ.. ఫిర్యాదు క్లోజ్ చేయడమే విధి నిర్వహణా?

టౌన్‌ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్‌గా క్షేత్రస్థాయిలో నిర్మాణాలను పరిశీలించి నిబంధనల అమలును నిర్ధారించాల్సిన బాధ్యత మీపై లేదా? మై క్యూర్‌లో వచ్చిన ఫిర్యాదును క్లోజ్ చేయడానికి ముందు ఏయే అంశాలను పరిశీలించారు? ప్లాట్లు 75, 76 నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయని నిర్ధారించారా? సెల్లార్ నిర్మాణం చట్టబద్ధమేనా? కమర్షియల్ భవనానికి అనుమతులు ఉన్నాయా? తనిఖీ నివేదికలో ఏముంది? ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత లేదా?ఫిర్యాదును క్లోజ్ చేస్తే నిర్మాణంపై వచ్చిన అభ్యంతరాలు మాయమైపోతాయా? నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణం ఉంటే కేవలం ఆన్‌లైన్ ఫిర్యాదు మూసివేతతో అది సక్రమమైపోతుందా? ఉద్యోగ బాధ్యత అంటే ఫిర్యాదులను పరిష్కరించడమా? లేక ఫిర్యాదులు క్లోజ్ చేయడమేనా?

ఉన్నతాధికారులారా.. సర్కిల్--57పై ప్రత్యేక విచారణ జరిపించండి!

జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, టౌన్‌ప్లానింగ్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి. ఉషోదయ కాలనీలోని ప్లాట్లు 75, 76 వద్ద జరుగుతున్న నిర్మాణాలను స్వతంత్ర బృందంతో మరోసారి తనిఖీ చేయించాలి. మంజూరైన భవన అనుమతులు, ఆమోదిత ప్రణాళికలు, సెల్లార్ అనుమతులు, పార్కింగ్, సెట్‌బ్యాక్‌లు, వాణిజ్య వినియోగంపై సమగ్ర నివేదిక రూపొందించాలి. మై క్యూర్ ఫిర్యాదుపై సైట్ విజిట్ చేసిన అధికారుల తనిఖీ నివేదికను, ఫిర్యాదు క్లోజర్‌కు గల కారణాలను పరిశీలించాలి.నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే నిర్మాణదారుడిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తేలితే సంబంధిత అధికారులపైనా శాఖాపరమైన చర్యలు చేపట్టాలి.ప్రజల ఫిర్యాదులకు విలువ లేదా? బిల్డర్ నిర్మాణాలకే ప్రాధాన్యతా? మై క్యూర్ ఫిర్యాదును క్లోజ్ చేసినంత మాత్రాన సమస్య పరిష్కారమైనట్లు కాదని అధికారులు గుర్తించాలి. ఉషోదయ కాలనీలో అక్రమ సెల్లార్, కమర్షియల్ నిర్మాణంపై నిజాని జాలు బయటపెట్టాల్సిన బాధ్యత సర్కిల్--57 అధికారులదే. బిల్డర్ రాజ్యమా? ప్రభుత్వ నిబంధన ల రాజ్యమా?అన్నది ఉన్నతాధికారుల చర్యలే తేల్చాలి!

గంజాయి మత్తులో చిత్తవుతున్న యువత - సవాల్‌గా మారుతున్న ఫామ్‌హౌస్ పార్టీలు



హైదరాబాద్ :

బిడ్డలపై ఆ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కలలు కంటారు. కానీ ఆ కలలన్నీ కల్లలవుతున్నాయి. చేతిలో పుస్తకాలు పట్టుకోవాల్సిన విద్యార్థులు మత్తులో మునిగి తేలుతున్నారు. కాలేజీకి వెళ్తున్నామంటూ ఇంటి నుంచి బయలుదేరి మధ్యలో దారి తప్పుతున్నారు. నగర శివారు ప్రాంతాల్లో బర్త్ డే పార్టీల పేరుతో ప్రాణాంతకమైన వ్యసనాలకు బానిసలవుతున్నారు. ఫ్రెండ్?షిప్ పేరుతో మొదలైన పరిచయాలు, సరదాగా రుచి చూసిన అలవాట్లు, వాళ్ల జీవితాలను మత్తుకు చిత్తు చేస్తున్నాయి.నగర శివార్లలో ఇటీవల జరిగిన ఫామ్?హౌస్? కేసులే అందుకు నిదర్శనం. వరుసగా వెలుగు చూసిన ఈ ఫామ్‌హౌస్ పార్టీ కేసులు, విద్యార్థులపై దాని ప్రభావంపై అందోళన వ్యక్తమవుతోంది. మరి దీనిపై నిపుణులు చెబుతున్నదేంటి? పిల్లలను మత్తు బారిన పడకుండా తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి ఈ కథనంలో తెలుసుకుందాం.రోజుకు 10-15 ఫిర్యాదులుచదువుకోవాల్సిన వయసులో కొందరు విద్యార్థులు మత్తుకు బానిసలవుతున్నారు. సిగరెట్‌తో మొదలవుతున్న అలవాటు క్రమంగా మద్యం, గంజాయి వాడకం వరకు వెళ్తోంది. ఒక్కసారి ప్రయత్నిస్తే ఏమవుతుందిలే అనే ఆలోచనే చివరకు వ్యసనంగా మారుతోంది. నగర శివారు ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగంపై పోలీసులకు రోజూ 10 నుంచి 15 ఫిర్యాదులు అందుతున్నాయి. వీటిలో ఎక్కువగా యువత, విద్యార్థులే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఆపరేషన్ కవచ్ పేరిట పోలీసులు చేసిన తనిఖీల్లో ఈ ఏడాది ఇప్పటివరకు రెండు వేల మందికి పరీక్షలు నిర్వహించగా, 1400 మంది మత్తు పదార్థాలు తీసుకున్నట్లు నిర్ధారణ కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.ఒకేసారి 108 మంది విద్యార్థులు అదుపులోకిమరోవైపు నగర శివార్లలోని ఫామ్‌హౌస్‌లు కూడా పోలీసులకు సవాలుగా మారుతున్నాయి. పుట్టినరోజు వేడుకలు, వీకెండ్ పార్టీలు, స్నేహితుల కలయికల పేరుతో కొందరు యువకులు మత్తు పదార్థాలకు దగ్గరవుతున్నారు. చేవెళ్ల సమీపంలోని ఓ ఫామ్‌హౌస్‌పై దాడి చేసిన పోలీసులు ఏకంగా 108 మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో నలుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు వైద్య పరీక్షల్లో తేలింది. కుటుంబాలకు దూరంగా హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల స్నేహితుల ప్రభావంతో ఇలాంటి చెడు అలవాట్లకు లోనవుతున్నట్లు పోలీసులు గుర్తించారు.డబ్బుకు ఆశపడి గంజాయి విక్రయంద్రగ్స్ వినియోగంతో పాటు వాటి సరఫరా కూడా పోలీసులకు సవాలుగా మారుతోంది. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో కొందరు విద్యార్థులే విక్రేతలుగా మారుతున్నారు. విద్యాసంస్థల్లో పని చేసే కొందరు సిబ్బంది సైతం డబ్బుకు ఆశపడి గంజాయి విక్రయిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్ విక్రయించే ముఠాలపై నిఘా పెట్టడం, వారి నెట్‌వర్క్‌ను గుర్తించడం పోలీసులకు కష్టంగా మారుతోంది. డ్రగ్స్ సరఫరా చేసే వారిని పట్టుకోవడానికి డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి ఆధారాలు సేకరించాల్సి వస్తోంది.“2000 మందిని టెస్ట్ చేస్తే అందులో 1400 మందికి పాజిటివ్? వచ్చింది. అనుమానితులుగా చెక్ చేసిన వారిలో 60 శాతం వరకు డ్రగ్స్?కు బానిసైనట్టు తేలింది. ఈ డ్రగ్ ?ముఠాలను పట్టుకోవాలంటే చాలా కష్టం. 5 నుంచి 6 నెలల పాటు ప్రత్యేక ఆపరేషన్? నిర్వహించాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో డ్రగ్ సరఫరా చేసే అతన్ని పట్టుకోవాలంటే చాలా కష్టంగా మారింది.” – రెడ్డన్న, విశ్రాంత ఎస్పీప్రమాదంలో పిల్లల భవిష్యత్తుడ్రగ్స్‌కు అలవాటుపడిన విద్యార్థులను గుర్తించడమే కాదు, వారిని ఆ వ్యసనం నుంచి బయటపడేయడం కూడా అంతే ముఖ్యం. పిల్లలు మత్తుకు బానిసలయ్యారనే విషయం తెలిసినా పరువు పోతుందనే భయంతో కొందరు తల్లిదండ్రులు చికిత్స చేయించేందుకు వెనకాడుతున్నారు. ఈ వైఖరి పిల్లల భవిష్యత్తునే ప్రమాదంలో పడేస్తోంది.ఇది ఏమాత్రం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. పిల్లలతో స్నేహపూర్వక బంధాన్ని పెంపొందించుకోవాలని సూచిస్తున్నారు. డ్రగ్స్‌కు బానిసైన వారిని నేరస్థులుగా చూడటమే కాదు, వారికి డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా సరైన చికిత్స అందించాలి. అదే సమయంలో మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న ముఠాలపై మోపితేనే యువత భవిష్యత్తును కాపాడగలమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

యాక్సిడెంట్‌లకు అడ్డాగా 'రాజీవ్ రహదారి' - ఆగని రోడ్డు ప్రమాదాలు, మరణాలు!

హైదరాబాద్ :



రాజీవ్ రహదారి రోడ్డు ప్రమాదాలకు కేంద్రంగా మారుతోంది. ఉత్తర తెలంగాణను రాజధానితో అనుసంధానించడానికి, పరిశ్రమలకు ముడి పదార్థాలను రవాణా చేయడానికి, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లోని ముఖ్యమైన ప్రాంతాలకు ట్రాఫిక్‌ను సులభతరం చేయడంలో ఇది చాలా కీలకమైనది. ఇంత ముఖ్యమైన రహదారిపై ఎక్కడ చూసినా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రెండు లేన్ల రహదారిని నాలుగు లేన్ల రహదారిగా మార్చే పనిని 2007లో పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) పద్ధతిలో సుమారు రూ. 1,358 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారు.ఇది 2014లో పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. ఇది హైదరాబాద్‌ను సిద్దిపేట, కరీంనగర్, పెద్దాపల్లి, గోదావరిఖనిలతో కలుపుతూ జైపూర్ మండలంలోని ఇందారంలో ముగుస్తుంది. ఈ రహదారి మొత్తం పొడవు 206.178 కిలోమీటర్లు. జిల్లాలో ఇందరాం ఎక్స్‌రోడ్డు నుంచి గోదావరి వంతెన వరకు దూరం సుమారు 7 కిలోమీటర్ల కంటే ఎక్కువగా ఉంటుంది.

7 కిలోమీటర్ల పరిధిలో 5 మరణాలు

ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ చివరి వరకు రాజీవ్ రోడ్డుపై 1,067 ప్రమాదాలు జరిగాయి. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, వీరిలో 355 మంది మరణించగా, 464 మంది గాయపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని 7 కిలోమీటర్ల పరిధిలో ఈ ఏడాది ఇప్పటివరకు 5 మరణాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. మార్చి 3న వాణిజ్య పన్నుల శాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ అలపూరి అనురాగ్, పోలీస్ శాఖకు చెందిన లక్ష్మణ్, అంజిబాబు, గణేష్ నిమజ్జనం చూసి ఇంటికి తిరిగి వెళ్తుండగా వారిని ఒక లారీ ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు మృతి చెందారు.

బ్లాక్?స్పాట్‌ల వద్దే ప్రమాదాలు

ఇందారం ఎక్స్?రోడ్ నుంచి గోదావరి వంతెన వరకు ఉన్న నాలుగు లేన్ల రహదారిపై అనేక ప్రమాదకర ప్రదేశాలు ఉన్నాయి. ఇందారం ఎక్స్?రోడ్, టేకుమట్ల ఎక్స్?రోడ్, సజీర్‌పల్లి ఫ్లైఓవర్, ఇందారం , ఐకే-1ఏ మూలమలుపు, అటవీ శాఖ చెక్ పోస్ట్ ప్రాంతాల సమీపంలో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మార్గం గుండా బొగ్గు, కంకర, బూడిద, ఇసుక, ఇతర రవాణా వాహనాలు ప్రయాణిస్తాయి. ప్రమాదాలను నివారించడానికి పోలీసులు బారికేడ్లు, వేగ పరిమితులు, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. కానీ వాహనదారులు రహదారి భద్రతా ప్రమాణాలను పాటించకపోవడమే ప్రమాదాలకు కారణంగా కనిపిస్తోంది.

'అగ్రికల్చర్ వర్సిటీ వీసీపై చర్యలు తీసుకోండి'.. గవర్నర్‌కు మహిళా ప్రొఫెసర్ ఫిర్యాదు

హైదరాబాద్, నవంబర్ 10: అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై రాష్ట్ర గవర్నర్‌కు మహిళా ప్రొఫెసర్ లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. లైంగిక వేధింపులకు సంబంధించి వీసీపై చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే డీజీపీకి, ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు బాధితురాలు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్ చేపట్టిన ఆందోళనలకు మహిళా నేతలు మద్దతుపలికారు. వీసీకి వ్యతిరేకంగా మాట్లాడితే బదిలీలు చేస్తున్నారంటూ మహిళా ప్రొఫెసర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదిన్నరలో 1150 మందిని వీసీ జానయ్య బదిలీ చేసినట్లు తెలుస్తోంది.ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మహిళా ప్రొఫెసర్ మాట్లాడుతూ.. అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జానయ్య లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నారని.. ఈ విషయంపై డీజీపీ, గవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాను ఫిర్యాదు చేసిన దానిపై ఇప్పటి వరకు ఎలాంటి యాక్షన్ తీసుకోలేదన్నారు. వీసీ జానయ్య.. తన ఛాంబర్‌లోకి పిలిచి అసభ్యంగా ప్రవర్తించారని.. తనతో పాటు ఢిల్లీకి రావాలని వేధింపులకు గురి చేశారని ఆరోపించారు.వైస్ ఛాన్సలర్ జానయ్యకు ఇక్కడ కొంతమంది ప్రొఫెసర్లు అండగా ఉన్నారని బాధితురాలు తెలిపారు. ఉమెన్ కమిషన్ ఈ వ్యవహారంపై సుమోటోగా కేసు నమోదు చేసిందని.. మహిళా కమిషన్‌కు తన వద్ద ఉన్న ఆధారాలన్నీ ఇస్తానని అన్నారు. వీసీ జానయ్యను ప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. వాట్సాప్ కాల్స్, మెసేజ్‌లు చేస్తూ ఇబ్బందులకు గురి చేశారన్నారు. నాలాంటి మహిళలు చాలామంది అతని చేతిలో వేధింపులకు గురవుతున్నారని ఆవేదన చెందారు. 'నన్ను ట్రాన్స్‌ఫర్ చేయడం వల్లే ఆరోపిస్తున్నానని అవాస్తవాలు చెబుతున్నారు' అంటూ మహిళా ప్రొఫెసర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

హిందూ సమాజానికి సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాల్సిందే



హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) మండిపడింది. సోనియా హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించింది. అందుకుగానూ హిందూ సమాజానికి సోనియా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. కాగా, సోనియా గాంధీ రాసిన తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' మంగళవారం విడుదలైంది. ఈ క్రమంలో అందులో ఉన్న పలు అంశాలపై వీహెచ్‌పీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. హిందువులపై అఘాయిత్యాలు, మారణకాండలు జరుగుతున్నప్పుడు సోనియా మౌనంగా ఉంటారని, కానీ ముస్లింలైన ఉగ్రవాదులు లేదా దురాక్రమణదారులపై చర్యలు తీసుకున్నప్పుడల్లా ఆందోళన వ్యక్తం చేస్తారని ఎద్దేవా చేసింది. ఈ మేరకు వీహెచ్‌పీ కేంద్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి సురేంద్ర జైన్ ఓ ప్రకటన విడుదల చేశారు.

'ముస్లిం ఓటర్లను ఆకర్షించేందుకే సోనియా కన్నీరు'

సోనియా గాంధీ తన ఆత్మకథలో బాబ్రీ మసీదు కూల్చివేతపై కన్నీరు పెట్టుకున్నట్లు పేర్కొనడాన్ని వీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శి సురేంద్ర జైన్ తీవ్రంగా తప్పుపట్టారు. ముస్లిం ఓటర్లను ఆకర్షించేందుకే బాబ్రీ మసీదు కూల్చివేతపై సోనియా విచారం వ్యక్తం చేస్తున్నట్లు నటిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో ఆమె కురిపిస్తున్న ఈ విచారం కేవలం మొసలి కన్నీళ్లేనని ఎద్దేవా చేశారు. బాబ్రీ మసీదు కూల్చివేతపై సోనియా ఆవేదన వ్యక్తం చేశారని, కానీ దిల్లీ పేలుళ్లకు కారణమైన ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడి ప్రాణాలు విడిచిన పోలీస్ అధికారి మోహన్ శర్మ త్యాగంపై మౌనం వహించారని ఆరోపించారు. "విదేశీ దురాక్రమణదారుడైన బాబర్ క్రూరత్వానికి ప్రతీక బాబ్రీ మసీదు. దాని కూల్చివేతపై సోనియా గాంధీ కళ్ల నుంచి కన్నీళ్లు ప్రవహించాయి. పేలుళ్లతో దిల్లీని వణికించిన ఉగ్రవాదులు బట్లా హౌస్‌లో దాక్కున్నప్పుడు ధైర్యవంతులైన భద్రతా సిబ్బంది ఆ ఉగ్రవాదులను ఎన్‌కౌంటర్‌లో హతమార్చినప్పుడు కూడా సోనియా ఆవేదన చెందారు. ఆ ముష్కరుల దాడిలో ఇన్‌స్పెక్టర్ మోహన్ శర్మను తీవ్రంగా గాయపడి, ఆ తర్వాత అమరుడయ్యారు. కానీ ఆ ధైర్యవంతుడైన అధికారి త్యాగానికి సోనియా కన్నీళ్లు కార్చలేదు. హిందువులపై జరిగిన హింసాత్మక ఘటనలపై సోనియా ఎప్పుడూ స్పందించలేదు. కశ్మీర్‌లో హిందువులను ఊచకోత కోసినప్పుడు, లోయలో 350కి పైగా దేవాలయాలను కూల్చివేసినప్పుడు ఆమె మౌనంగా ఉన్నారు. ఇలాంటి హృదయవిదారకమైన ఘటనలు జరిగినప్పుడు ఎప్పుడూ సోనియా కన్నీళ్లు కార్చలేదు. ముస్లింలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నంలో హిందువులను, సైనికుల త్యాగాలను అవమానించేలా సోనియా, ఆమె సహచరులు చేసిన వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ వ్యాఖ్యల వల్ల హిందూ సమాజం మనస్తాపానికి గురైంది. అందుకే సోనియా గాంధీ, ఆమె సహచరులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం." -సురేంద్ర జైన్, వీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శిఅప్పుడు కన్నీరు కార్చలేదేం : సురేంద్ర జైన్‌దిల్లీలో గోవధ వ్యతిరేక ఆందోళన సందర్భంగా సాధువుల హత్య, నిరాయుధులైన కరసేవకుల హత్య గురించి సోనియా విచారం వ్యక్తం చేశారా? అని సురేంద్ర జైన్ ప్రశ్నించారు. బస్తర్‌లో నక్సలైట్ల చేతిలో తమ సొంత పార్టీ నాయకులే హత్యకు గురైనప్పుడు ఆమె కన్నీళ్లు కార్చారా? పహల్గాంలో హిందూ పర్యటకులను వారి మతం గురించి అడిగి మరీ దారుణంగా హత్య చేసినప్పుడు సోనియా విలపించారా? అని ధ్వజమెత్తారు. 1984లో సిక్కులపై జరిగిన దమనకాండకు సోనియా భర్త, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీయే కారణమని ఆరోపించారు. దీపావళి కాలుష్యానికి కారణమవుతుందని, కానీ ఈద్ పండగ సమయంలో వాయు నాణ్యత సూచిక పెరగదని కాంగ్రెస్ నాయకులలో ఒకరైన రషీద్ అల్వీ చేసిన వ్యాఖ్యలపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను తాము లౌకికవాదులుగా చెప్పుకునే పార్టీలన్నీ హిందువులను అవమానిస్తూ ముస్లిం ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. హిందూ సమాజం వారికి తగిన గుణపాఠం నేర్పిస్తుందని అన్నారు.సోనియాపై కంగనా ఫైర్‌మరోవైపు, బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ సైతం కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ కుటుంబంలో సోనియా ప్రవేశాన్ని ఒక రహస్య విదేశీ మహిళ రాకగా అభివర్ణించారు. గాంధీ కుటుంబ చరిత్రలో జరిగిన కొన్ని విషాద మరణాలను ప్రస్తావిస్తూ, సోనియా గాంధీ అధికారంలోకి రావడం వెనుక చాలా రహస్యమైన యాదృచ్ఛికతలు ఉన్నాయని ఆరోపించారు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్‌లో కంగన పోస్ట్ పెట్టారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు ఆప్టిమస్ గ్రూప్ రూ.50 లక్షల విరాళం!

- పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి చేయూత
- దాతలు ముందుకు రావడం అభినందనీయం: డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబర్ 10 (పీపుల్స్ న్యూస్)

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ అభివృద్ధికి దాతలు ముందుకు వస్తుండటం సంతోషకరమని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. పోలీసు కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి ఆప్టిమస్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ పార్ట్‌నర్ డాక్టర్ డి. శ్రీనివాసరెడ్డి రూ.50 లక్షల విరాళం అందజేశారు.

మంగళవారం మైండ్‌స్పేస్‌లోని పెరెల్ క్లబ్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్ సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్‌కు విరాళం చెక్కును అందించారు.ఈ విరాళం నిధులను పాఠశాలలో తరగతి గదులు, సైన్స్, టెక్నాలజీ ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా వసతులు, డిజిటల్ విద్యా సదుపాయాల కల్పనకు వినియోగించనున్నారు. పోలీసు సిబ్బంది పిల్లలతోపాటు సాధారణ ప్రజల కుటుంబాలకు చెందిన విద్యార్థులకు సైతం సమాన ప్రాతిపదికన నాణ్యమైన విద్య అందించడమే పాఠశాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో అత్యుత్తమ విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు, దాతలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్రీడలు, ఇతర రంగాల్లోనూ మెరుగైన అవకాశాలు కల్పించేలా పాఠశాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. విరాళం అందించిన డాక్టర్ శ్రీనివాసరెడ్డిని అభినందించారు.డాక్టర్ డి. శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతూ.. పోలీసులంటే తనకు ఎంతో గౌరవమని, సమాజ భద్రత కోసం వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. పోలీసు కుటుంబాల పిల్లల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే సంకల్పంతో రూ.50 లక్షల విరాళం అందించినట్లు తెలిపారు. విద్య ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, ఎస్ఎస్సీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ఐటీ రంగానికి చెందిన సంస్థల ప్రతినిధులు, ఆర్టీసీ, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళా భద్రతకు భరోసా కేంద్రం అండ!

- సైబరాబాద్‌లో నూతన భరోసా కేంద్రం ప్రారంభం..
- బాధిత మహిళలకు ఒకే చోట అన్ని సేవలు
- వైద్య, న్యాయ, మానసిక కౌన్సెలింగ్ సేవలు అందుబాటులోకి: డీజీపీ సీవీ ఆనంద్
- ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి 'సైబరాబాద్ మూవ్స్'.. నవంబర్ 26 నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు



హైదరాబాద్,క్రైమ్ బ్యూరో నవంబర్ 10 (పీపుల్స్ న్యూస్)

మహిళలు, బాలికల భద్రతకు మరింత భరోసా కల్పించడంతోపాటు నేర బాధితులకు సమగ్ర సహాయం అందించడమే లక్ష్యంగా సైబరాబాద్‌లో నూతనంగా నిర్మించిన భరోసా కేంద్రాన్ని డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. మహిళలపై జరిగే లైంగిక దాడులు, ఇతర నేరాల బాధితులకు వైద్య పరీక్షలు, మానసిక కౌన్సెలింగ్, న్యాయపరమైన సహాయం, అవసరమైన ఇతర సేవలను ఒకే వేదికపై అందించడం ఈ కేంద్రం ప్రత్యేకత అని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. భరోసా కేంద్రం నిర్మాణం పూర్తికావడానికి ఏడేళ్ల సమయం పట్టిందని, సుదీర్ఘ నిరీక్షణ అనంతరం కేంద్రం ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. దేశంలోనే ప్రత్యేకమైన విధానంలో భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. బాధిత మహిళలకు పోలీసు సహాయంతోపాటు వారు ఎదుర్కొన్న మానసిక వేదన నుంచి కోలుకునేందుకు అవసరమైన కౌన్సెలింగ్ అందిస్తున్నట్లు చెప్పారు. వైద్య పరీక్షలు, న్యాయ సహాయం, ఇతర సేవలను ఒకే చోట అందించడం వల్ల కేసుల దర్యాప్తు, న్యాయ ప్రక్రియ మరింత సమర్థంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ప్రత్యేక పోక్సో కోర్టు ఏర్పాటు కూడా నేరస్తులకు శిక్షలు పడే అవకాశాలను మెరుగుపరిచిందన్నారు.

మహిళల భద్రతలో ఎస్ఎస్సీ కీలక పాత్ర.

మహిళల భద్రత కోసం సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్-ఎస్సీ) అందిస్తున్న సహకారాన్ని డీజీపీ అభినందించారు. రహేజా డైరెక్టర్ శ్రావణ్ భరోసా కేంద్రం నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించడం ప్రశంసనీయమన్నారు. గతంలోనూ మహిళల భద్రతకు సంబంధించిన పలు కార్యక్రమాలకు ఎస్-ఎస్సీ మద్దతుగా నిలిచిందని గుర్తుచేశారు. మహిళల భద్రత సామాజిక బాధ్యతగా భావించి ఐటీ సంస్థలు మరింతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ట్రాఫిక్ సమస్యకు 'సైబరాబాద్ మూవ్స్'.









సైబరాబాద్ పరిధిలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతోందని డీజీపీ పేర్కొన్నారు. ముఖ్యంగా ఐటీ సంస్థలు, ఆసుపత్రులు ఉన్న ప్రాంతాల్లో రద్దీ సమయాల్లో వాహనాల రాకపోకలు ఇబ్బందికరంగా మారుతున్నాయని తెలిపారు. ఈ సమస్యకు ఆచరణాత్మక, శాశ్వత పరిష్కారాలు కనుగొనే లక్ష్యంతో నవంబర్ 26 నుంచి 28 వరకు మూడు రోజుల పాటు 'సైబరాబాద్ మూవ్స్' పేరిట ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఐటీ కంపెనీలు, ఆసుపత్రులు, కార్పొరేట్ సంస్థలు, ప్రజా రవాణా నిర్వాహకులు, ఎస్ఎస్సీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్‌పూలింగ్, ప్రజా రవాణా వినియోగం, ఉద్యోగుల ప్రయాణ సమయాల నిర్వహణ వంటి అంశాలపై వినూత్న ప్రతిపాదనలతో ముందుకు రావాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణకు కొత్త ప్రయోగాలు చేసేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని, ఆచరణ సాధ్యమైన ప్రతిపాదనలకు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

షీ టీమ్స్ నుంచి టీ సేఫ్ వరకు ఎన్నో సేవలు.

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ.. 2013 నుంచి 2016 వరకు అప్పటి సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన డీజీపీ సీవీ ఆనంద్ వేసిన పునాదులు నేడు సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలుగా రూపుదిద్దుకున్నాయని అన్నారు.మహిళల భద్రత కోసం ప్రారంభించిన షీ టీమ్స్, షీ షటిల్స్, సేఫ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేసిన ఉమెన్ పెట్రోల్ వాహనాలు, టీ సేఫ్ యాప్ మహిళలకు ఆపద సమయంలో అండగా నిలుస్తున్నాయని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు.పాస్‌పోర్టు వెరిఫికేషన్‌లోనూ సైబరాబాద్ కమిషనరేట్ దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు. గతంలో 57 రోజులు పట్టే పాస్‌పోర్టు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సీవీ ఆనంద్ ప్రవేశపెట్టిన 'వేరి ఫాస్ట్' కార్యక్రమం ద్వారా ఎనిమిది రోజులకు తగ్గించారని గుర్తుచేశారు. గత 14 ఏళ్లుగా పాస్‌పోర్టు వెరిఫికేషన్‌లో దేశంలోనే మొదటి స్థానంలో కొనసాగడం గర్వకారణమన్నారు.టీ-స్పార్క్ వంటి కార్యక్రమాలతో పోలీసు సేవలను మరింత మెరుగుపరుస్తున్నామని, సీసీటీఎన్ఎస్, ఈ-సాక్షి, ఐసీజేఎస్ వంటి సాంకేతిక వ్యవస్థల వినియోగంతో దర్యాప్తు, నేరాల నియంత్రణలో పురోగతి సాధించామని వివరించారు. గతంలో 22 శాతంగా ఉన్న కన్విక్షన్ రేటు ప్రస్తుతం 42 శాతానికి పెరిగిందని తెలిపారు.

పోలీసుల సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే గాంధీ.

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. సైబరాబాద్‌లో భరోసా కేంద్రం ప్రారంభం కావడం సంతోషకర మన్నారు. ఐటీ, సేవా రంగ సంస్థలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, కరోనా సమయంలో ఆయా సంస్థలు అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.తమ నియోజకవర్గంలో ప్రధాన సమస్య ట్రాఫిక్ అని, ఎండను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు అభినందనలు తెలిపారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళల భద్రతకు భరోసా కేంద్రం అందుబాటులోకి రావడం తమ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు.

ఈ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎస్ఎస్సీ సంస్థ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దీపావళికి శ్మశానంలో పూజలు- ప్రసాదంగా కరెన్సీ నోట్లు- ఆ ఆలయంలో వింత సంప్రదాయం!



మహారాష్ట్ర : దీపావళి రోజు దాదాపు అందరూ ఇంట్లో పూజలు అవ్వగానే టపాసులు పేల్చి సంబరాలు చేసుకుంటారు. కానీ ఇక్కడి ప్రజలు మాత్రం హిందూ శ్మశాన వాటికలోని మహకాళి దేవాలయానికి వెళ్తారు. అదీ కూడా కేవలం అమ్మవారి ఆశీస్సుల కోసమే కాకుండా ముఖ్యంగా అక్కడ పంచే ప్రసాదం కోసం బారులు తీరుతారు. అంత ప్రత్యేకం ఏంటనీ అనుకుంటున్నారా? అక్కడ సాధారణంగా పెట్టే పేలాలు, బత్తాసలతో పాటు కొత్త కరెన్సీ నోట్లను ప్రసాదంగా పంపిణీ చేస్తారు. ఇందులో పది, ఇరవై రూపాయల నోట్ల నుంచి అప్పుడప్పుడు పంద, ఐదు వందల రూపాయల నోట్లు కూడా ఉంటాయి. ఇంతకీ ఈ ఆలయం ఎక్కడ ఉందో తెలుసా?

మహారాష్ట్ర అమరావతిలోని హిందూ శ్మశాన వాటికలోని మహకాళి దేవాలయంలో సంప్రదాయ ప్రసాదాలైన పేలాలు, చక్కెర బత్తాసాలతో కరెన్సీని పంపిణీ చేస్తారు. రూ. 10, రూ. 20, కొన్నిసార్లు రూ. 100, రూ. 500ల కొత్త కరెన్సీ నోట్లను భక్తులకు పంపిణీ చేస్తారు. ఇది కేవలం దబ్బు మాత్రమే కాదని, అమ్మవారి ఆశీర్వాదమని, ఇంట్లో సిరిసంపదలను తీసుకువచ్చే ఒక శుభసూచకమని నమ్ముతారు. వీటిని తమ పూజా గదుల్లో లేదా బీరువాల్లో ఉంచుకుంటే ఏడాది పొడవునా ఐశ్వర్యం, సుఖసంతోషాలు లభిస్తాయని విశ్వసిస్తారు. దీంతో దీపావళి రాత్రి వేల సంఖ్యలో భక్తులు మహకాళి ఆలయానికి చేరుకున్నారు.43 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం ఆలయ ప్రధాన అర్చకులు శక్తి మహారాజ్ చేతుల మీదుగా భక్తులకు ఈ నోట్ల ప్రసాదాన్ని అందిస్తారు. లాహ్యాలు, పుటాణాలు (వేయించిన శనగలు), బత్తాసలతో పాటు కొత్త పది, ఇరవై రూపాయల నోట్లను ప్రసాదంగా పంపిణీ చేశారు. కొందరు భక్తులకు ఒకటి లేదా రెండు నోట్లు, మరికొందరికి నాలుగు నుంచి ఐదు నోట్లు అందజేశారు. అప్పుడప్పుడు, కొందరు భక్తులకు ప్రసాదంతో పాటు వంద లేదా ఐదు వందల రూపాయల నోట్లు కూడా లభించాయి. దీపావళి రాత్రి 8 గంటల నుంచి మొదలైన భక్తుల రాక తెల్లవారుజామున 3 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగింది. అమ్మవారి దర్శనం, ఈ ప్రత్యేక ప్రసాదం కోసం భక్తులు కిలోమీటర్ల మేర క్యూ లైన్లలో నిల్చోని దాదాపు 2 గంటల పాటు వేచి చూశారు. పిల్లలు, వృద్ధులు, పురుషులు, మహిళలు ఇలా పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ ప్రసాదాన్ని స్వీకరించడానికి తరలివచ్చారు. అమరావతితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు మహాకాళి అమ్మవారి ఆశీస్సులు పొందడానికి వచ్చారు.

అత్తాపూర్‌లో పోలీసుల ‘చబుత్రా మిషన్’.. 10 మంది అదుపులోకి!

■ 30 మందికి పోలీసుల కౌన్సెలింగ్.. రాత్రివేళ రోడ్లపై అనవసరంగా తిరిగితే కఠిన చర్యలు





హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 10 (పీపుల్స్ న్యూస్)

రాత్రి వేళల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ డీసీపీ ఎస్. శ్రీనివాస్, ఏసీపీ టి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఫుట్ పెట్రోలింగ్‌తో పాటు ‘చబుత్రా మిషన్’ నిర్వహించారు.అత్తాపూర్ ఎస్‌హెచ్‌ఓ ఎ. సీతయ్య నేతృత్వంలో ఎస్‌ఐ జయరాజు, పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి అత్తాపూర్, ఎన్.ఎం. గూడా, 9వ నంబర్, అర్ష్ మహల్, సిఖ్ చవాణీ, ఎం.ఎం. పహాడీ, చింతల్‌మెట్ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై తిరుగుతున్న 10 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో 30 మందికి కౌన్సెలింగ్ నిర్వహించి, నేర కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిరంతరం పోలీసుల నిఘా.

ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ రాత్రి వేళల్లో ఫుట్ పెట్రోలింగ్, ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని అత్తాపూర్ ఎస్‌హెచ్‌ఓ ఎ. సీతయ్య తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి బీఎంఎస్ సంపూర్ణ మద్దతు.

ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి: బాలు యాదవ్



వనపర్తి బ్యూరో నవంబర్ 10

వనపర్తి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ధర్నా కార్యక్రమానికి భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) నాయకులు సంఘీభావం ప్రకటించారు. ధర్నాలో ప్రత్యక్షంగా పాల్గొని ఉద్యోగులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బీఎంఎస్ పాలమూరు విభాగ ప్రముఖ్ బాలు యాదవ్ మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా కరోనా సమయంలో వారు అందించిన సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు.అయినప్పటికీ ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతోపాటు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, తగిన వేతనాలు, మెరుగైన సేవా పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల హక్కుల సాధన కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని బాలు యాదవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఎంఎస్ వనపర్తి జిల్లా కన్వీనర్ బాలకృష్ణ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, శివసాయి తదితర బీఎంఎస్ నాయకులు పాల్గొని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.కార్మికుల హక్కులే లక్ష్యం.. కార్మికుల సమస్యల పరిష్కారమే పోరాటం అని నాయకులు పేర్కొన్నారు.

G+2 అనుమతుల మాటున మరో మూడు అంతస్తుల అక్రమ నిర్మాణమా?

■ నిజాంపేట సర్కిల్--58లో బిల్డర్ బరితెగింపు.. టౌన్‌ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి?

■ అనుమతులు ఒక లెక్క.. నిర్మాణాలు మరో లెక్క! నిబంధనలను తుంగలో తొక్కుతున్నారా?

■ ప్లాట్ నంబర్ 185లో అదనపు అంతస్తుల నిర్మాణంపై ఉన్నతాధికారులు స్పందించాలి!



కుత్బుల్లాపూర్: నవంబర్ 10 (పీపుల్స్ న్యూస్)

నిజాంపేట సర్కిల్--58 పరిధిలో భవన నిర్మాణ నిబంధనలు అమలవుతున్నాయా? లేక నిర్మాణదారుల ఇష్టారాజ్యమే కొనసాగుతోందా? అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. G+2 అంతస్తులకు అనుమతులు తీసుకుని, మరో మూడు అంతస్తులు అదనంగా నిర్మిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి.నిజాంపేటలోని అలిపి సర్కిల్ సమీపంలో శిల్ప పారడైస్ వద్ద ప్లాట్ నంబర్ 185లో అనుమ తులకు మించి అదనపు అంతస్తుల నిర్మాణం జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అనుమతులు G+2 వరకే ఉంటే, అదనంగా మరో మూడు అంతస్తుల నిర్మాణానికి ఎవరు అనుమతి ఇచ్చారు? నిర్మాణానికి సంబంధించిన అనుమతి పత్రాలను అధికారులు పరిశీలించారా? క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

టౌన్‌ప్లానింగ్ అధికారుల కళ్లు ఎక్కడ?

నగరంలో చిన్నపాటి నిర్మాణ మార్పులకే నిబంధనల పేరుతో ప్రశ్నించే అధికారులు, బహుళ అంతస్తుల నిర్మాణంలో అనుమతులకు మించి పనులు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఎందుకు స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణ పనులు కొనసాగుతున్నా సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు గుర్తించలేదా? గుర్తించినా చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

అనుమతులకు మించి నిర్మాణమైతే చర్యలెప్పుడు?

G+2 అనుమతుల పేరిట అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారనే ఆరోపణలపై సర్కిల్--58 టౌన్‌ప్లానింగ్ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలి. మంజూరైన భవన నిర్మాణ అనుమతులు, ప్రస్తుత నిర్మాణ స్థితిని సరిపోల్చి నిబంధనల ఉల్లంఘన జరిగిందో లేదో నిర్ధారించాలి. అక్రమ నిర్మాణం నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బిల్డర్ నిర్మాణమే శాసనమా?
అధికారుల బాధ్యత ఏమిటి?

ప్రభుత్వ నిబంధనలు సామాన్యులకు మాత్రమేనా? నిర్మాణదారులకు వర్తించవా? నిజాంపేట సర్కిల్--58 టౌన్‌ప్లానింగ్ విభాగం ఈ ఆరోపణలపై బహిరంగంగా వివరణ ఇవ్వాలి. ప్లాట్ నంబర్ 185 నిర్మాణంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది.



రీజినల్ రింగ్ రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం అందించాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా బ్యూరో,నవంబర్ 10

నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని మండలాలు, తూప్రాన్ మండలంలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ కార్యాలయం నుంచి రీజినల్ రింగ్ రోడ్డు అథారిటీ అధికారులతో గూగుల్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, భూముల వివరాలు, యాజమాన్య హక్కులు, రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన భూ యజమానులను గుర్తించాలని తెలిపారు.భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లింపులో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం పరిహారం అందించి, వారి ప్రయోజనాలను కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి గఫర్ , సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు మరో అవకాశం

అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా బ్యూరో,నవంబర్ 10 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ -2026లో భాగంగా గైర్హాజరు వలస వెళ్లిన మరణించిన డూప్లికేట్గా గుర్తించి, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు చేర్చని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.మెదక్ పట్టణంలోని దయారాలో ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు తమ వివరాలతో కూడిన ఎలక్ట్రోరల్ ఫారాలను తిరిగి పూరించి, సంబంధిత దీూకుసమర్పించాలన్నారుగైర్హాజరు, వలస, మరణం, డూప్లికేట్గా గుర్తించి నప్పటికీ ఎలక్ట్రోరల్ ఫారాలు అందని ఓటర్ల బూత్‌వారీ జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాలు,గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన బహిరంగ ప్రదేశాల్లో మరోసారి ప్రదర్శించడం జరుగుతుందన్నారు.ఓటరు నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉన్నట్లయితే, గతంలో ఎలక్ట్రోరల్ ఫారం సమర్పించకపోవడానికి గల కారణాలను పేర్కొంటూ, నిర్దేశిత అనుబంధంప్రకటనతో పాటు పూర్తి చేసిన, సంతకం చేసిన ఫారాన్ని సంబంధిత కు స్వయంగా (లేదా) కుటుంబంలోని వయోజన సభ్యుల ద్వారా అందజేయవచ్చన్నారు.అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడడంతో పాటు, డూప్లికేట్ ఓటరు నమోదుకు అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు

హ్యామ్ రోడ్ల కోసం రూ.వి.2 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు హడ్కో ఓకే

హైదరాబాద్ : తెలంగాణలో హ్యామ్ రోడ్లకు అడ్డంకులు తొలగిపోయాయి. హ్యామ్ రోడ్ల నిర్మాణం కోసం ఆర్ అండ్ బీకి హడ్కో రూ.9.2 వేల కోట్ల రుణం ఇవ్వనుంది. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో సుమారు 6,092 కి.మీ. రహదారులను రూ.13,006 కోట్లతో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా తీసుకునే రూ. 9,100 కోట్ల రుణానికి సంబంధించి వడ్డీ రేటుపై హడ్కో ఆర్థిక శాఖ మధ్య నెలకొన్న ప్రతిష్టంభన ఒక కొలిక్కి వచ్చింది. తొలుత వేర్వేరు కాలపరిమితులకు 8.6 శాతం, 9.1 శాతం వడ్డీ రేట్లను ప్రతిపాదించిన హడ్కో. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు మొత్తం 15 సంవత్సరాలకు 8.6 శాం వడ్డీ రేటుతో రుణం ఇవ్వడానికి అంగీకరించింది. ఈ ప్రాజెక్టులో కాంట్రాక్టర్లు సమకూర్చుకోవాల్సిన 60 శాతం వాటా నిధులకు రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీతో రుణాలు అందించే ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. మిగిలిన ప్రభుత్వ వాటా నిధులకు ఆర్థిక శాఖ తుది అనుమతులు రాగానే పనులు ఊపందుకోనున్నాయి.అలాగే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో సుమారు 7,449 కి.మీ. మేర 2,162 గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ. 6,294.81 కోట్లతో పిలిచిన 17 ప్యాకేజీల టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయ ంది. రాబోయే రెండు నెలల్లో రుణాలు మంజూరై సంక్రాంతి నాటికి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం. మొత్తానికి హడ్కో వడ్డీ రేట్ల వివాదం పరిష్కారం కావడం, గ్రామీణ రోడ్ల టెండర్లు ఖరారు కావడంతో హ్యామ్ రోడ్ల ప్రాజెక్టుకు లైన్ క్లియర్ అయినట్లయింది.



చిటికెన వేలిపై గోవర్ధన గిరిని మోసిన కృష్ణుడు- 'గోవిందా' నామం వెనక ఉన్న అసలు కథ ఇదే!



భగవంతుడైన శ్రీకృష్ణుడు గోకులంలో ఎన్నో లీలావిలాసాలు చేసాడు. అందులో ఒకటి గోవర్ధనోద్ధారణ! గర్వంతో శ్రీకృష్ణుడు భగవంతుడనే విషయాన్ని మర్చిపోయిన ఇంద్రునికి గుణపాఠం నేర్పడానికి శ్రీకృష్ణుడు చేసిన గోవర్ధనోద్ధార లీలా విశేషాలను గోవర్ధన పూజ అని, అన్నకూట్ అని జరుపుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈ సంద ర్భంగా గోవర్ధన పూజ ఎప్పుడు? ఆ రోజు ఎవ రిని పూజించాలి? ఈ పూజ వెనుక ఉన్న ఆంత ర్యం ఏమిటి? విషయాలు తెలుసుకుందాం.

గోపాలకృష్ణుని లీలలు

శ్రీకృష్ణుడు గోకులంలో ఉండేటప్పుడు ఎన్నో బాల్యక్రీడలు చేసాడు. సాక్షాత్తు భగవంతుడైన శ్రీ కృష్ణుడు సాధారణ గోవుల కాపరిలాగా గోపాలకులతో కలిసి గోవులను మేపుతూ, వారితో కలిసి చల్దులు ఆరగిస్తూ గడిపేవాడు. ఈ క్రమంలో బాల కృష్ణుడు అనేక లీలలు ప్రదర్శించాడు. గోపాలకుల నిర్మల భక్తికి ప్రసన్నుడైన కృష్ణుడు నిరంతరం వారితో కలిసి మెలిసి తిరుగుతుండేవాడు.ఇంద్రయాగంమన పురాణాల ప్రకారం ఇంద్రుడు వర్షాలు కురిపించే దేవుడు. ద్వాపర యుగానికి పూర్వం వరకు ప్రజలంతా వర్షాల కోసం ఇంద్రయాగం చేసేవారు. ఆ ఇంద్రయాగంతో సంతృప్తి చెందిన ఇంద్రుడు సమృద్ధిగా వర్షాలు కురిపించేవాడు, దాంతో పంటలన్నీ చక్కగా పండుతూ ఎలాంటి కరువు కాటకాలు లేకుండా అందరూ ఆనందంగా జీవించేవారు.

ఇంద్రుని గర్వం

ఈ విషయంలో ఇంద్రునికి కొంత గర్వం ఉండేది. ఎంతలా అంటే అందరూ పూజించే శ్రీకృష్ణుడు భగవంతుడే అన్న విషయం విస్మరించి, కృష్ణుడు కూడా తనను పూజించాలని అని అనుకునే వరకు ఆ గర్వం పెరిగింది. ఈ విషయాన్ని గమనించిన కృష్ణుడు ఇంద్రుని గర్వం అణిచి అతనికి బుద్ధి చెప్పాలనుకున్నాడు.

గోవర్ధన పర్వతాన్ని పూజించమన్న కృష్ణుడు

ప్రతి ఏడాదిలాగే ఇంద్రయాగం చేయడానికి గోకులంలో ప్రజలంతా సిద్ధమవుతున్నారు. ఇంద్రుని గర్వం అణచడానికి ఇదే సరైన సమయం అని తలచి కృష్ణుడు, గోకుల ప్రజలతో 'ఇకనుంచి మనం ఇంద్రుని పూజించవద్దు. మనకు ఆహారాన్ని, మన పశు వులకు గ్రాసాన్ని ఇస్తూ వర్షాలు కురవడానికి సహకరించే ఈ గోవర్ధన పర్వతాన్నే దైవంగా భావిద్దాం. వర్షాల కోసం ఈ గోవర్ధన పర్వతాన్నే మనమందరం పూజిద్దాం' అని అంటాడు. గోకుల వాసులకు కృష్ణుని మాట వేదవాక్కు లాంటిది. అందుకని వారందరూ గోవర్ధన పర్వతాన్నే పూజించసాగారు.

ఇంద్రునికి మాట చేరవేసిన నారదుడు

గోకుల వాసులంతా ఇంద్రయాగం మానేసి గోవర్ధన పూజ చేస్తున్నారనే విషయాన్ని నారద మహర్షి ఇంద్రునికి చెప్పాడు. వెంటనే ఆగ్రహించిన ఇంద్రుడు గోకుల వాసులకు తగిన బుద్ధి చెప్పాలని నిశ్చయించుకున్నాడు.

గోకులంపై రాళ్ల వర్షం

గోకుల వాసులపై ఆగ్రహించిన ఇంద్రుడు గోకులంపై ఏడు పగళ్లు, ఏడు రాత్రులు రాళ్ల వర్షాన్ని కురిపించింది. దాంతో గోకుల వాసులంతా అల్లకల్లోమైపోయారు. ఆ ధాటికి భయపడ్డ గోకుల ప్రజలు శ్రీకృష్ణుని శరణు వేడారు.గోవర్ధన గిరి మోసిన గోపాలుడు గోపాలకులపై అపారమైన కరుణతో శ్రీకృష్ణుడు తన చిటికెన వేలితో గోవర్ధన పర్వతాన్ని పైకెత్తి గోపాలకులతో 'ఓ గోపాలకులారా! మీ గోవులను, లేగలను తీసుకుని ఈ గోవర్ధన పర్వతం కిందకు రండి! మనమందరం ఇక్కడే క్షేమంగా ఉందాం. ఈ పర్వతంపై మనకు కావాల్సిన పళ్లు, పశువులకు కావాల్సిన గ్రాసం అన్ని ఉన్నాయి. ఈ రాళ్ల వర్షం ఆగేవరకు మీరందరూ ఇక్కడే రక్షణ పొందండి' అని పిలుపునిచ్చాడు.గోవర్ధన పర్వతం కింద సురక్షితంగా గోపాలకులు!కృష్ణుడు ఇచ్చిన అభయంతో గోపాల బాలకులు శ్రీకృష్ణుని అపారమైన కరుణకు ఆనందించి గోవర్ధన పర్వతం కింద ఏడు రాత్రులు, ఏడు పగళ్లు ఆనందంగా గడిపారు.

ఇంద్రుని గర్వభంగం

శ్రీకృష్ణుడు చేసిన గోవర్ధన లీలను చూసిన ఇంద్రునికి గర్వభంగం అయింది. సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడే శ్రీకృష్ణుడుగా అవతరించి ఉన్నాడన్న సంగతి విస్మరించి ఆయనచే పూజలందుకోవాలనుకున్న తన అజ్ఞానానికి చింతించాడు.అయిన శ్రీకృష్ణుడు ఇంద్రుని క్షమించాడు. ఆనాటి నుంచి గోకుల ప్రజలందరూ గోవర్ధన పూజ చేయడం ఆనవాయితీగా మారింది.

బలి చక్రవర్తి పాతాళానికి ఎందుకు వెళ్లాడు? భూమిపైకి తిరిగి వచ్చే వరం కథ ఇదే



దీపావళి అమావాస్య మరుసటి రోజు, కార్తిక శు ద్ధ పాడ్యమిని బలి పాడ్యమిగా జరుపుకోవడం సంప్రదాయం. ఈ సంప్రదాయం వెనుక శ్రీ మహావిష్ణువు దశావతారాలకు సంబంధించిన పురాణ గాథ ఒకటి ఉంది. ఈ సందర్భంగా అసలు బలి చక్రవర్తి ఎవరు? ఆయన పాతాళానికి ఎందుకు వెళ్లాడు? భూమిపైకి తిరిగి వచ్చే వరం ఆయనకు ఎవరిచ్చారు? అనే విషయాలు తెలుసుకుందాంలుగు పంచాంగం ప్రకారం కార్తిక శుద్ధ పాడ్యమిని బలి పాడ్యమిగా జరుపుకుంటాం. ఈ ఏడాది నవంబర్ 10, మంగళవారం కార్తిక శుద్ధ పాడ్యమి సందర్భంగా ఈ రోజునే బలి పాడ్యమిగా జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా బలి పాడ్యమి విశిష్టత గురించి తెలుసుకుందాం.

ఎవరీ బలి చక్రవర్తి?

శ్రీమద్భాగవతం, విష్ణు పురాణం ప్రకారం మహాభక్తుడైన ప్రహ్లాదుని మనుమడే బలి చక్రవర్తి. తన తాత మాదిరిగానే ఈయన కూడా విష్ణు భక్తుడు. ప్రజారంజకంగా పరిపాలించే గొప్ప పాలకుడు.

స్వర్గాధిపత్యం కోల్పోయిన ఇంద్రుడు

ఒకానొకసారి బలి చక్రవర్తి విశ్వజిత్ యాగం చేసి, విప్రులకు, మహర్షులకు దానధర్మాలు చేసి అత్యంత శక్తిమంతుడై ఇంద్రుడిపై దండెత్తి ఇంద్రలోకాన్ని ఆక్రమిస్తాడు. ఇంద్రుడు స్వర్గాధిపత్యాన్ని కోల్పోవడమే కాకుండా దేవతలు శక్తిహీనులవుతారు. ఆ సందర్భంలో దేవతలంతా కలిసి శ్రీ మహావిష్ణువును ప్రార్థిస్తారు. అప్పుడు శ్రీహరి తాను అవతార స్వీకారం చేసి బలి అహంకారాన్ని అణిచి, దేవతలకు పూర్వ వైభవాన్ని తీసుకు వస్తానని మాట ఇస్తాడు.

శ్రీ మహావిష్ణువు అవతార స్వీకారం

దేవతలకు అభయమిచ్చి నట్లుగానే శ్రీమన్నారా యణుడు కశ్యప ప్రజాపతి భార్య అయిన అదితి గర్భాన జన్మిస్తాడు. పుట్టీపుట్టగానే 5 సంవత్స రాల బాలుడిగా మారిపోతాడు. వామనుడిగా ఉన్న ఈ పిల్లవాడికి తల్లిదండ్రులు ఉపనయన సంస్కారాలు జరిపిస్తారు.

బలి చక్రవరి అశ్వమేధ యాగం

అదే సమయంలో బలి చక్రవర్తి అశ్వమేధ యాగం చేస్తున్నాడని, బ్రాహ్మణులకు భూరి విరాళాలు, దానధర్మాలు చేస్తున్నాడని వామ నుడికి తెలుస్తుంది. వెంటనే ఈ వామనుడు బలి యాగం నిర్వహిస్తున్న యాగశాల ప్రాంతానికి చేరుకుంటాడు. వామనుని చూడగానే అతని తేజస్సు చూసి బలి ఆశ్చర్యపోతాడు. ఏం కావాలో కోరుకోమంటాడు.

బలి పరవశం

అసలే విష్ణు భక్తుడైన బలి చక్రవర్తి వామన రూపంలో వచ్చింది శ్రీహరి అని గ్రహించి భక్తి పారవశ్యంతో హరి పాదాలు కడిగి ఆయన అడిగిన మూడు అడుగులు నేలను దానంగా ఇవ్వడానికి సిద్ధపడుతారు.ఇంతింతై వటుడింతై చూస్తుండగానే వామన రూపంలో ఉన్న శ్రీహరి మొదటి అడుగుతో భూమిని, రెండో అడుగుతో ఆకాశాన్ని ఆక్రమించి, మూడో అడుగు ఎక్కడ వేయాలని అడుగుతాడు. అప్పుడు బలి చక్రవర్తి సంకోచించకుండా తన శిరసుపై హరి పాదాన్ని మోపమని కోరుతాడు.

కర్వా చౌత్ రోజు జల్లెడలో భర్త ముఖం ఎందుకు చూస్తారు?

తమ భర్త క్షేమం కోసం, శ్రేయస్సు కోసం మహిళలు నిష్టగా ఆచరించే వ్రతం కర్వా చౌత్! ఇందులో భాగంగా మహిళలు రోజంతా ఉపవాస దీక్ష చేపట్టి, నూతన వధువుల్లాగా ముస్తాబై, చంద్రోదయం తర్వాత పూజచేసి దీక్ష విరమిస్తారు. ఉత్తరభారతంలో విశిష్టంగా జరుపుకునే ఈ పండుగ ఎలా జరుపుకోవాలి? కర్వా చౌత్ విశిష్టత ఏమిటి? అనే అంశాల గురించి పూర్తిగా తెలుసుకుందాం.

విభిన్న సంస్కృతుల మేళవింపు మన భారతం మన దేశంలో ఏ పండగైనా ఆయా సంప్రదాయాల ప్రకారం ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరుపుకోవడం తెలిసిందే! కర్వా చౌత్ పండుగ కూడా అలాంటిదే! విభిన్న సంస్కృతుల మేళవింపు అయిన మన భారత దేశంలో వృత్తి రీత్యా ఒక ప్రాంతం వారు ఇంకో ప్రాంతంలో స్థిరపడడం చూస్తున్నాం. ఈ క్రమంలో ఇప్పుడు దక్షిణాదిన కూడా ఉత్తరాది సంప్రదాయం అధికంగా కనిపిస్తోంది. ముఖ్యంగా హోలీ, ధన్ తేరస్ వంటి పండుగలు అన్ని ప్రాంతాల్లో జరుపుకోవడం చూస్తూనే ఉన్నాం. ఈ సందర్భంగా ఉత్తర భారత దేశంలో విశిష్టంగా జరుపుకునే కర్వా చౌత్ పండుగ ఎప్పుడు? ఆ రోజు ఎలాంటి నియమాలు పాటించాలో చూద్దాం.

కర్వా చౌత్ పండుగ ఎప్పుడు?

ఆశ్వయుజ బహుళ తదియ రోజున కర్వా చౌత్ పండుగ జరుపుకుంటారు. ఇదేరోజు దక్షిణాదిన ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అట్లతద్ది పండుగ జరుపుకోవడం కాకతాళీయం. పండగ ఏదైనా, అవి ఆయా ప్రాంతాల సంస్కృతి సంప్రదా యాల్ని ప్రతిబింబిస్తాయి. ఈ ఏడాది అక్టోబర్ 28, బుధవారం ఆశ్వయుజ బహుళ తదియ. అందుకే ఈ రోజునే కర్వా చౌత్ పండుగ జరుపుకోవాలి. సాధారణంగా కొన్ని పండుగలు ఇంటిల్లిపాదీ, బంధువులతో కలిసి జరుపుకుం టారు. మరికొన్ని పండుగలు మహిళలు మాత్రమే జరుపుకుంటారు. ప్రత్యేకించి కర్వా చౌత్ వ్రతంలో భాగంగా మహిళలు పార్వతీ దేవిని భక్తి శ్రద్ధలతో పూజించి, నిష్టతో ఉపవాసం చేస్తారు. ఉత్తరాది మహిళలు ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు.

చౌత్ మాత పూజ

కర్వా చౌత్ పండుగ సందర్భంగా మహిళలు తమ పసుపు కుంకుమలు చల్లగా చూడమని ప్రార్థిస్తూ పార్వతీదేవిని పూజిస్తారు. ఈ రోజు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు నీరు కూడా తాగకుండా కఠిన ఉపవాస దీక్షను చేపడతారు. ఈ రోజు 'చౌత్ మాత'ను పూజించడం సంప్రదాయం. పార్వతిదేవికి ప్రతిరూపంగా భావించే చౌత్ మాతాకు ఈ రోజు విశేష పూజలు చేస్తారు.

కర్వా చౌత్ వ్రతవిధానం

కర్వా చౌత్ వ్రతాన్ని ఆచరించే మహిళలు ఉదయాన్నే తలారా స్నానం చేసి ఒక కర్వాలో అంటే మట్టి పాత్రలో నీటిని తీసుకుని ఆ నీటితో పార్వతీదేవిని అభిషేకించి, పూజించి ఉపవాస దీక్షకు పూనుకుంటారు. ఇక సాయంత్రం సూర్యాస్తమయం తరువాత తిరిగి స్నానం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి, కర్వా చౌత్ వ్రతకథను పఠిస్తారు. అటు తర్వాత జల్లెడలో చంద్రుని చూసి, ఆపై భర్త ముఖాన్ని తిలకిస్తారు. అనంతరం చంద్రునికి అర్ఘ్యం సమర్పించి, తమ భర్త చేతులతో నీళ్లు తాగి



ఉపవాస దీక్ష విరమిస్తారు. ఇలా నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రసన్నం చేసుకోవడం వలన తమ సౌభాగ్యం శాస్వతంగా నిలుస్తుందని మహిళల విశ్వాసం.

కోడలికి అత్తగారి సారె!

సాధారణంగా కొత్తగా పెళ్లైన అమ్మాయికి, గర్భవతిగా ఉన్న అమ్మాయికి పుట్టింటి వారు సారె అందించడం సంప్రదాయం. అయితే ఇందుకు భిన్నంగా కర్వా చౌత్ పండుగ సందర్భంగా అత్తగారు తన కోడలికి సారె అందించడం పంజాబ్, హరియాణా వంటి రాష్ట్రాల్లో కనిపిస్తుంది. ఈ సారెను అక్కడ 'సర్గి' అంటారు. కర్వా చౌత్ పండుగ రోజు వ్రతం ఆచరించే ముందు కోడలికి అత్తగారు ఈ సారెను అందిస్తారు. ఈ సారెలో అత్తగారు తన స్వహస్తాలతో తయారు చేసిన పిండి వంటలు, పళ్లు, డ్రై ఫ్రూట్స్, చీర, గాజులు, పసుపు, కుంకుమ వంటి సుమంగళి ద్రవ్యాలు ఉంటాయి. వీటన్నింటిని ఒక పెద్ద పళ్లెంలో ఉంచి అత్తగారు తన కోడలికి అందిస్తుంది. కోడలు అత్తగారికి నమస్కరించి ఈ సారెను స్వీకరిస్తుంది.

అసలైన వేడుక సాయంత్రమే!

కర్వా చౌత్ వ్రతం రోజు సాయంత్రమయ్యేసరికి మహిళలంతా ఎరుపు రంగు వస్త్రాలు ధరించి ఒక్కచోటుకి చేరుతారు. కర్వా చౌత్ వ్రతం, పూజ పూర్తయ్యాక వ్రతకథను కూడా చదువుకుని ఒకరికొకరు పసుపు, కుంకుమ, బియ్యంతో, గాజులు, అద్దం వంటి వాటితో కూడిన పూజ థాలిని ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకుంటారు. ఈ సందర్భంగా వారు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడుపుతారు. ఇక రాత్రికి చంద్ర దర్శనం అయిన తర్వాత భర్త ముఖాన్ని జల్లెడలో చూసి, ఆయన చేతుల మీదుగా నీరు తాగి, అత్తగారు అందించిన సారెలోని పిండివంటలు ఆరగించి ఉపవాస దీక్షను విరమిస్తారు.

రాజస్థాన్‌లో 'బయా' సంప్రదాయం

కర్వా చౌత్ పండుగ సందర్భంగా రాజస్థాన్?లో ఓ ప్రత్యేక సంప్రదాయాన్ని పాటిస్తారు. అదేంటంటే ఈ రోజున తల్లులు వివాహమైన తమ కూతురికి పుట్టింటి నుంచి ప్రత్యేక బహుమతులు పంపిస్తారు. ఈ సంప్రదాయాన్ని 'బయా' అంటారు. ఈ సంప్రదాయంలో భాగంగా పెళ్లైన తమ ఆడపిల్లలకు కొత్త బట్టలు, పిండి వంటలు, పసుపు కుంకుమలు, గాజులు, మెట్టెలు, పువ్వులు వంటి వస్తువులు అందిస్తారు. వారి వారి తాహతకు తగినట్లు వెండి బంగారు ఆభరణాలు కూడా ఇచ్చే వారుంటారు. ఈ విధంగా 'బయా' పేరుతో ఈ ప్రత్యేక బహుమతులను తమ కుమార్తెలకు అందిస్తూ వారి సౌభాగ్యం కలకాలం నిలవాలని కోరుకుంటారు.

కలిసికట్టుగా ఉపవాసం

గుజరాత్ రాష్ట్రంలో కర్వా చౌత్ పండుగ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి సామూహిక ఉపవాస దీక్షలు చేపడతారు. ఈ సందర్భంగా మహిళలందరూ సమీపంలోని ఆలయానికి చేరుకుంటారు. అక్కడే ప్రత్యేక పూజలు చేసి, ఉపవాస దీక్ష చేస్తారు. భగవంతుని సమక్షంలో అందరూ కలిసి భజనలు, కీర్తనలు పాడుతూ అమ్మవారిని ప్రసన్నం చేసుకుంటారు. సాయంత్రం చంద్ర దర్శనం అయ్యాక జల్లెడలో భర్త ముఖాన్ని చూసి నీరు తాగి ఉపవాస దీక్షను విరమిస్తారు. ఇలా కలిసికట్టుగా పండుగ చేసుకోవడం వలన సామాజిక దృఢపడతాయని విశ్వాసం.

వినూత్న సంప్రదాయం

ఇక హిమాచల్ ప్రదేశ్?లో ఓ వినూత్న సంప్రదాయం ఉంది. కర్వా చౌత్ పండుగ సందర్భంగా అక్కడి మహిళలు అందరూ ఒక్కచోట చేరి వారు స్వయంగా రాసి, బాణీ కట్టిన పాటలు పాడుకుంటూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడుపుతారు. సాయంత్రం చంద్ర దర్శనం అయ్యాక జల్లెడలో భర్త ముఖాన్ని చూసి నీరు తాగి ఉపవాస దీక్షను విరమిస్తారు.

రెట్టింపు సంతోషం

పండుగ అంటే కేవలం ఉపవాస దీక్షలు, దేవుని ఆరాధన మాత్రమే కాదు. వాటితో పాటుగా అందరూ కలిసి ఒక్కచోట చేరి ఉత్సాహంగా, ఆనందం గడపడం వలన పండుగ సంతోషం రెట్టింపవుతుంది.

పంచుకుంటే పెరిగే ఆనందం

నిజానికి కర్వా చౌత్ పండుగ ఉత్తర భారతంలో పుట్టినా, క్రమంగా ఈ పండుగ దక్షిణాదికి కూడా విస్తరించింది. భార్యాభర్తల అనుబం ధానికి, అత్తాకోడళ్ల సఖ్యతకు, ఇరుగుపొరుగు వారితో మెరుగైన సామాజిక బంధాలకు ప్రతీకగా నిలిచే ఇలాంటి పండుగలను ప్రాంతా లకు అతీతంగా అందరూ జరుపుకోవాలి. పండుగ ఆనందాన్ని అందరికీ పంచాలి. ఈ కర్వాచౌత్ వ్రతాన్ని మనం కూడా ఆచరిద్దాం.


చలికాలం చర్మం పొడిబారుతుందా? - ఈ కొరియన్ 'స్లగ్గింగ్ ట్రెండ్' ట్రై చేయాల్సిందే!

అందాన్ని కాపాడుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. నిత్యం యవ్వనంగా, కాంతివంతంగా మెరిసిపోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఇందుకోసం రకరకాల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడుతుంటారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియా పుణ్యమా అని రోజుకో కొత్త బ్యూటీ ట్రెండ్ పుట్టుకొస్తుంది. అలా ఈ మధ్యకాలంలో ఒక కొరియన్ బ్యూటీ ట్రెండ్ తెగ వైరల్ అవుతోంది. అదే, 'స్లగ్గింగ్ ట్రెండ్'. ఇంతకీ అసలు స్కిన్?కేర్ ప్రియులను ఆకర్షిస్తున్న ఈ ట్రెండ్ ఏంటి? ఎలా వాడాలి? దీన్ని ఎవరెవరు ట్రై చేయొచ్చు? వంటి పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.

రాత్రి పడుకునే ముందు ముఖాన్ని శుభ్రం చేసి, మాయిశ్చరైజర్ తర్వాత పెట్రోలియం జెల్లీని మందంగా ముఖానికి అప్లై చేయడమే ఈ కొరియన్ స్లగ్గింగ్ బ్యూటీ ట్రెండ్ ప్రత్యేకత. ఇలా చేస్తే ఉదయానికల్లా ముఖం మెరిసిపోతుందంటున్నారు నిపుణులు. కొంతమంది దీన్ని పాటిస్తూ ఆ తరహా వీడియోలను సోషల్? మీడియాలో షేర్ చేస్తున్నారు కూడా. అయితే భారతీయ వాతావరణానికీ, మన చర్మతత్వానికీ ఇది ఎంతవరకు పనిచేస్తుందనే దానిపై నిపుణులు మాత్రం స్లగ్గింగ్ అనేది నైట్ స్కిన్ కేర్ రొటీన్‌లో చివరి స్టెప్ అంటున్నారు.

ఇది చర్మంలోని తేమ బయటకు పోకుండా లాక్ చేసి చర్మానికి రక్షణ కల్పిస్తుంది. పాశ్చాత్య దేశాలకు ఇది మంచిదే అయినా, మన వాతావరణం ఎక్కువ తేమతో కూడి ఉంటుంది. ఇక్కడ ఎక్కువమందికి జిడ్డు చర్మతత్వం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇలాంటి వాళ్లు చర్మంపైన మాయిశ్చరైజర్, పెట్రోలియం జెల్లీ రాసుకుంటే చర్మ రంధ్రాలు మూసు కుపోయి మొటిమలు, బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్ వచ్చే ప్రమాదం లేకపోలేదంటున్నారు. కానీ డ్రై స్కిన్ ఉన్నవాళ్లు మాత్రం చలికాలంలో ఈ స్కిన్ రొటీన్ ప్రయత్నించొచ్చని చెబుతున్నారు. అది కూడా నిపుణుల సలహా మేరకు మాత్రమే పాటించాలంటున్నారు. అప్పుడు కూడా కొన్ని నియమాలు ఫాలో అవ్వాలని చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

రాత్రివేళ రెనాల్, ఏహెచ్ఏ, బీహెచ్ఏ లేదా గ్లైకాలిక్ యాసిడ్‌లు ఉన్న ఎక్స్‌ఫోలియేటర్స్



ఉపయోగిస్తుంటే వాటిపై ఈ పెట్రోలియం జెల్లీని అప్లై చేయకూడదంటున్నారు.

ముఖం కడిగిన తర్వాత హైడ్రేటింగ్ మాయిశ్చరైజర్ రాసి, ఆ తర్వాత పలుచగా పెట్రోలియం జెల్లీని రాయాలని చెబుతున్నారు. అంతేకాదు, డైలీ స్లగ్గింగ్ చేయడం కూడా మంచిది కాదని సూచిస్తున్నారు.

ఈ స్లగ్గింగ్ ట్రెండ్?ను వారానికి ఒకట్రె డుసార్లు మాత్రమే ట్రై చేయాలి. పెట్రోలియం జెల్లీకి ప్రత్యామ్నాయంగా ప్లాంట్‌బేస్డ్ ఆయిల్, సెరమైడ్స్ ఉండే మాయిశ్చరైజర్‌ను ఎంచుకుంటే మేలు అంటున్నారు నిపుణులు.

అంకుషాపురాన్ని గంగాదేవిపల్లిలా తీర్చిదిద్దుతున్న మహిళా సర్పంచ్-నీళ్ల ట్యాంక్ పైకెక్కి సాహసం!

■ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతుల సేవలు అభినందనీయం

■ మహిళ అయినా తగ్గేదేలే..ట్యాంక్ పైకెక్కి శుభ్రం చేయించిన వైనం వైరల్

■ పారిశుధ్యం, సీసీ రోడ్లు, వీధి దీపాలు, హరితహారం, డంపింగ్ యార్డు, సీసీ కెమెరాలతో గ్రామానికి నయా కళ

■ ఇండ్లు, కష్టసుఖాల్లో అండగా సర్పంచ్ దంపతులు





జయశంకర్ భూపాలపల్లి, పీపుల్స్ డైరీ, నవంబర్ 10

సాధారణంగా సర్పంచ్ అనగానే కుర్చీలో కూర్చుని పనులు చేయించే నాయకులను చూస్తాం. కానీ అంకుషాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు మాత్రం అందుకు భిన్నం.

నీళ్ల ట్యాంక్ పైకెక్కి సాహసం!

స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో, మహిళ అనే సంకోచం లేకుండా స్వయంగా నీళ్ల ట్యాంకు పైకి ఎక్కి శుభ్రం చేయించారు. ఈ ఘటన మండలంలోనే హాట్ టాపిక్ గా మారింది.

గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులు-గంగాదేవిపల్లి తరహాలోపారిశుధ్యంలో నంబర్ వన్

ప్రతిరోజూ చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలింపు..మౌలిక వసతులైన సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటు..పచ్చదనం కోసం హరితహారం, నర్సరీ పెంపకం లాంటి కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని పచ్చదనంతో ఉట్టిపడేలా సుందరీకరణ చేస్తున్నారు.

శాంతి భద్రతల కోసం సీసీ కెమెరాలు:

గ్రామంలో నేరాలు, దొంగతనాలు జరగకుండా, గ్రామ భద్రత కోసం కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు.



దీంతో గ్రామంలో ఎవరు వస్తున్నారు, పోతున్నారనేది పంచాయతీ పర్యవేక్షణలో ఉంది. ఈ నిర్ణయాన్ని మహిళలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా గ్రామసభలు




నిర్వహించి చర్యలు తీసుకుంటున్నారు.

ప్రజల కష్టసుఖాల్లో అండగా

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరు, ఎవరైనా చనిపోతే వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం వంటి మానవతా కార్యక్రమాలు చేస్తున్నారు. మొత్తంగా అభివృద్ధి, సేవ, మానవత్వం, భద్రత కలగలిసిన సర్పంచ్ గా క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతుల సేవలను అధికారులు, మండల ప్రజలు, గ్రామస్తులు కొనియాడుతున్నారు.

వినియోగదారులపై ట్రూ అప్ ఛార్జీల భారం - ఆ అదనపు బిల్లులు ఎవరు కట్టాలి?



హైదరాబాద్ : విద్యుత్తు సంస్థ మోపుతున్న 'ట్రూ అప్' ఛార్జీలతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. అసలే ఎల్‌నినో కారణంగా ఉక్కపోతలతో ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు ఎక్కువ విద్యుత్? బిల్లులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్న వారికి, ఈ ఛార్జీలు మరింత భారంగా మారాయి. నెలవారీ బిల్లులు తడిసి మోపెడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్తు కొనుగోలు, సరఫరా ఖర్చులు పెరిగినప్పుడు, ఆ లోటును భర్తీ చేసుకోవడానికి వీలుగా అదనంగా వసూలు చేసుకొనేందుకు విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) డిస్కమ్‌లకు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఈ నెల నుంచి 26 నెలలపాటు ఈ ఛార్జీలను వసూలు చేయనుంది. ప్రస్తుతం అద్దె ఇళ్లలో, కొన్ని వాణిజ్య భవనాల్లో 'ట్రూఅప్' ఛార్జీలు ఎవరు చెల్లించాలన్న విషయమై పెద్ద చర్చ నడుస్తోంది.

ట్రూ అప్ చెల్లింపులపై వివాదాలు

2022-23 సంవత్సరానికి సంబంధించి సరాసరి నెలవారీ వినియోగ ఛార్జీలు కొందరికి సాధారణంగా, మరికొందరికి భారీగా సమోదవుతున్నాయి. విద్యుత్తు వినియోగదారుల్లో చాలా మంది అద్దెకు ఇళ్లు, వాణిజ్య దుకాణాలు తీసుకున్నవారు ఉన్నారు. పరిశ్రమల లీజుదారులూ ఉన్నారు. ఉద్యోగ, ఉపాధి అవసరాల నిమిత్తం చాలా మంది ఇళ్లు మారుతున్నారు. వ్యాపార అభివృద్ధికి చేరే చోటకు వెళ్లడం, దివాలా తీయడం వంటి కారణాలతో అద్దె వాణిజ్య భవనాలను ఖాళీ చేస్తుంటారు. ఇలాంటి వాటికి సంబంధించి ట్రూఅప్? ఛార్జీలు ఎవరు చెల్లించాలనే దానిపై వివాదాలు ప్రారంభమయ్యాయి. కొద్ది మొత్తంలో వచ్చిన వాటిని పట్టించుకోకున్నా రూ.వందలు, రూ.వేలల్లో వచ్చిన బిల్లులపై మీరంటే, మీరు చెల్లించాలని యజమానులు, అద్దెకున్నవారు వాదనలకు దిగుతున్నారు. అయితే ఈ భారం ఎవరు మోయాలనే సందిగ్ధం చాలా చోట్లే ఉంది.

అసలు ట్రూ అప్ అంటే ఏంటి?

2022-23 సంవత్సరంలో సరాసరి నెలవారీ విద్యుత్తు వినియోగంపై యూనిట్?కు 30 పైసల చొప్పున 100 యూనిట్లకు రూ.30 వసూలు చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ ఏడాది నవంబరు నుంచి (అక్టోబరు వినియోగానికి సంబంధించిన) ట్రూఅప్ పేరుతో అదనపు ఛార్జీలు విధిస్తున్నారు. గతంలో అదనపు వినియోగ డిపాజిట్ వసూలు చేసినప్పుడు కూడా ఇలాగే చర్చ జరిగింది. అప్పుడు భవన యజమానులే వీటిని చెల్లించారని విద్యుత్? అధికారులు చెబుతున్నారు.

డిసెంబరు నుంచి అదనపు ఛార్జీలు

ఈ నవంబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు ట్రూఅప్? ఛార్జీలు వసూలు చేసేందుకు సంస్థ నిర్ణయించింది. నవంబర్‌లో యూనిట్‌పై 30 పైసల చొప్పున మోపడంతో వినియోగదారులపై అదనపు భారం పడింది. డిసెంబర్ నుంచి యూనిట్?కు 50 పైసల చొప్పున అదనంగా వసూలు చేయనున్నారు. ట్రూఅప్ ఛార్జీలంటే కేవలం ఛార్జీలు పెంచడమేనని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, అది నిజం కాదని అధికారులు పేర్కొంటున్నారు.ట్రూ అప్ ఛార్జీలు ఎందుకు?2022-23 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్తు సరఫరా సంస్థలు (డిస్కంలు) విద్యుదుత్పత్తికి, కొనుగోళ్లకు చేసిన ఖర్చులకు వచ్చిన ఆదాయానికి మధ్య వ్యత్యాసం ఉంది. ఆ నష్టాన్ని వినియోగదారుల నుంచి వసూలు చేయడాన్నే ట్రూ అప్? ఛార్జీ అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే డిస్కంలకు జరిగిన ఆర్థిక నష్టాన్ని లేదా అదనపు వ్యయాన్ని విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) అనుమతితో వినియోగదారుల నెలవారీ బిల్లులతోపాటు అదనంగా వసూలు చేయడం.

కే కే కమిటీ కాలయాపన ఇంకెంతకాలం

■ ఇంకా ఎంత మంది అశువులు బాయాలే.

■ కమిటీని నిలదీసిన - చంటి భద్రయ్య

ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (పీపుల్స్ న్యూస్)

ఉద్యమకారులకు ఇప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం కే కే కమిటీ ఇంకెంత కాలం కాలయాపన చేస్తుందని ఉద్యమ కారుల ఫోరం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కమిటీని నిలదీశారు. ఇంకా ఎంతమంది ఉద్యమకారులు అశువులు తీసుకోవాలని ఆవేదన చెందారు . తెలంగాణ స్వరాష్ట్రం కోసం తెగించి పోరాడిన ఉద్యమకారులకు హక్కులు ఆత్మ గౌరవం కావాలని గత తొమ్మిది సంవత్సరాలుగా డా. చీమ శ్రీనివాస్ ఆధ్వర్యం లో వివిధ దశల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నోపోరాటాలు చేస్తే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. కే కే కమిటీ లో ఆరుగురు సభ్యులను




నియమించిన బిన్నాభిప్రాయలతో ఎవరికి వారే యమున తీరే అన్న చందంగా కమిటీ నిర్వాకం కొనసాగుతుందని ఆరోపించారు. ప్రభుత్వం ఉద్యమకారులకోసం ఏదో ఒకటి చేస్తుందని ఆశతో వారి కుటుంబాలు ఎదురు చూస్తున్నారని అన్నారు. కే కే కమిటీ కాలయాపన వల్ల విసిగి వేసారి పిట్టల్లాగ రోజుకొక్కరు చొప్పున చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన కుటుంబాలను సైతం గుర్తించి వారికి కోటి రూపాయల చొప్పున నష్ట పరిహారం అందించాలని , కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డు , 250 గజాల ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్లు , 25000 పింఛన్ , బస్సు ట్రైన్ పాస్ సౌకర్యం కల్పించి ప్రభుత్వ చిత్తశుద్ధితో హామీలను నిలబెట్టు కోవాలని ఆయన కోరారు. కమిటీ పేరుతో ఇంకా కాలయాపన చేస్తే కమిటీ సభ్యుల ఇంటి ముట్టడి కార్యక్రమం చేపట్టి ,చావుడప్పు కొట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

రసాయన ఎరువులతో రైతులకు నష్టాలే ఎక్కువ - సేంద్రియ సాగుతోనే అధిక లాభాలు!

హైదరాబాద్:

రసాయన ఎరువులతో పంట ఉత్పాదకత కన్నా సబ్సిడీ రూపంలో 182 శాతం అధికంగా ఖర్చవుతోందని క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ వెల్లడించింది. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేల సారం తగ్గడం, పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాలు కలుషితం కావడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపింది. ఈ పరిస్థితుల్లో రైతులకు ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు అందడం లేదని పేర్కొంది.



తగ్గుతున్న ఎరువుల సామర్థ్యం

క్లైమేట్ ట్రెండ్స్ విడుదల చేసిన 'ది ఎకనామిక్స్ ఆఫ్ కల్టివేషన్' నివేదిక ప్రకారం 1970 సంవత్సరంలో ఒక కిలో రసాయన ఎరువుల వినియోగానికి 13.4 కిలోల పంట ఉత్పత్తి లభించేది. అయితే 2015 సంవత్సరం నాటికి అది కేవలం 2.7 కిలోలకు పడిపోయింది. దీనికి ప్రధాన కారణం భూసారం క్షీణించడం, ఎరువుల విపరీత వినియోగమేనని నివేదిక పేర్కొంది.

అంతర్జాతీయ పరిణామాలతో పెరుగుతున్న భారం

ఎరువుల తయారీకి అవసరమైన ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ దిగుమతుల్లో హర్మూజ్ జలసంధి కీలక పాత్ర పోషిస్తోంది. ఈ మార్గంలో అంతరాయాలు ఏర్పడటంతో ఒక్క నెలలోనే యూరియా ధరలు 53.7 శాతం పెరిగాయని నివేదిక వెల్లడించింది. దేశీయ యూరియా ఉత్పత్తి కూడా 0.8 మిలియన్ టన్నులు తగ్గినట్లు వివరించింది.

సేంద్రియ సాగుతో అధిక ఆదాయం

రసాయన వ్యవసాయంతో పోలిస్తే సేంద్రియ వ్యవసాయంలో ప్రారంభ దశలో ఉత్పత్తి 10 శాతం తగ్గినా రైతులకు 22 నుంచి 35 శాతం అధిక లాభాలు లభించే అవకాశం ఉందని నివేదిక తెలిపింది. కనీసం మూడు సంవత్సరాల పాటు సేంద్రియ పద్ధతులను కొనసాగిస్తే ఉత్పాదకత కూడా మెరుగుపడుతుందని పేర్కొంది.

ఏపీ ప్రకృతి వ్యవసాయం ఆదర్శం

రైతులను క్రమంగా బయో ఆధారిత, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించాలని క్లైమేట్ ట్రెండ్స్ సూచించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు అవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపింది. సేంద్రియ సాగును ప్రోత్సహించేందుకు హెక్టారుకు ఆర్థిక సహాయం అందిస్తే రైతుల ఆదాయం పెరగడంతో పాటు ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల నిధులు ఆదా అవుతాయని నివేదిక స్పష్టం చేసింది.

రోడ్ల నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్

మెదక్ జిల్లా బ్యూరో,నవంబర్ 10

765 డి765 డిజి రోడ్ల నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ నుంచిజాతీయ రహదారుల అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయంపేట నుంచి సిద్దిపేట పరిధిలో ఉన్న 765-ణ, 765-ణ+ రోడ్ల నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులు, భూ యజమానులకు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం తగిన నష్టపరిహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రోడ్ల నిర్మాణం కోసం చేపడుతున్న



భూసేకరణ ప్రక్రియలో బాధితులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని, భూముల సర్వే, రికార్డుల పరిశీలనను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.భూములు కోల్పోతున్న బాధితుల వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిహారం చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులుసమన్వయంతో పనిచేయాల నిసూచించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనులతో పాటు భూములు కోల్పోతున్న రైతులు, బాధితుల ప్రయోజనాలను కూడా పరిరక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కె పి హెచ్ బి భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దారుణం ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు



హైదరాబాద్, నవంబర్ 10 : కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్ బి భూములను వేలం వేయొ ద్దని, కూకట్‌పల్లి హుడా ట్రక్ పార్క్‌కు సంబంధించిన ప్రభుత్వ భూములను విక్రయించవద్దని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ నిరసన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్ పల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల వేలం ప్రతిపాదనపై ఎదుర్కొంటున్న ఆందోళనలను, సమస్యలను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను ఆయన స్వీకరించి, వారి సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేసిన సమయంలోనే ఈ ప్రాంత ప్రజల అవసరాలను, భవిష్యత్తు తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కొంత భూమిని పార్కులు, క్రీడా మైదానాలు, ఇతర ప్రజోపయోగ సదుపాయాల కోసం ఎమినిటీస్ స్థలాలుగా కేటాయించడం జరిగిందని గుర్తుచేశారు. అలాగే కూకట్ పల్లికి సంబంధించి ఆనాడు పట్టణ శివారు ప్రాంతంగా గుర్తించి రైతుల దగ్గర నుంచి భూమిని స్వీకరించి ట్రక్ పార్కింగ్ కోసం ఆ రోజు ఈ స్థలాన్ని కేటాయించారు మరి ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా కేవలం వారి అవసరాలనే దృష్టిలో ఉంచుకొని భూములను వేలం వెయ్యడం సరికాదని వారు గుర్తు చేశారు,ఇప్పటికే కూకట్‌పల్లి వంటి అత్యంత రద్దీ ప్రాంతంలో జనాభా రోజురోజుకూ పెరుగుతూ ప్రజలు అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా అవసరాల కోసం అందుబాటులో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం అత్యంత దారుణమని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తు తరాల పిల్లల కోసం పార్కులు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకునేలా పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు స్పష్టం చేశారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన ప్రభుత్వం, విలువైన ప్రభుత్వ భూములను విక్రయించి ఆదాయం సమకూర్చుకోవాలనే ఆలోచన చేయడం సరికాదని ఈటల రాజేందర్ అన్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడే ప్రభుత్వ ఆస్తులను విక్రయించి లబ్ధి పొందాలనే ధోరణిని ప్రభుత్వం ప్రదర్శిస్తోందంటూ విమర్శించారు.ప్రజల



అవసరాలు, భవిష్యత్తు తరాల ప్రయోజనాలను పక్కనపెట్టి వారి ఇష్టం వచ్చినట్టు ప్రజలు తీసుకునే ఇటువంటి నిర్ణయాలను ప్రజలు సహించరని, ప్రజలే తగిన సమయంలో తమ అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేస్తారని,ఎట్టి పరిస్థితుల్లోనూ కే పి హెచ్ బి ప్రభుత్వ భూములు, కూకట్‌పల్లి హుడా ట్రక్ పార్క్ భూముల వేలం ప్రక్రియను నిలిపివేయాలని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని తక్షణమే మార్చుకొని ఆ భూములను పూర్తిగా ప్రజా అవసరాలకే కేటాయించాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి జిల్లా బిజెపి అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి , నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, మూసాపేట్ డివి జన్ మాజీ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ భూముల పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



వేలేరు, నవంబర్ 10,
హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురు నాయకులు మంగళవారం కాంగ్రెస్ లో చేరారు. మండలం లోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ నాయకులు మాజి సర్పంచ్ గోదల రాజిరెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో హన్మకొండ లోని అయన నివాసం లో కండువా కప్పి వారిని పార్టీ లోకి ఆహ్వానించారు.మల్లికుదుర్ల 8వ వార్డు సభ్యురాలు రంగు రజిత కూడా కండువా కప్పుకున్నారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్ర మం లో ఉపసర్పంచ్ దయాకర్, బొజ్జ రాజు యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు కుంట రాజు యాదవ్ మారుపాక రవి,
భగవాన్, స్వప్న,
రజిని,తదితరులు పాల్గొన్నారు...

సన్న బియ్యం విక్రయాల్లో అక్రమాలకు చెక్.. రైస్ డిపోపై కేసు నమోదు..

■ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి.. అధికారుల హెచ్చరిక..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, /
సిద్దిపేట పట్టణంలో సన్న బియ్యం విక్రయాలు ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే జరిగేలా పౌరసరఫరాల శాఖ, తూనికలు-కొలతల శాఖ అధికా రులు మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రత్నదీప్ సూపర్ మార్కెట్, మోర్ సూపర్ మార్కెట్, నేషనల్ సూపర్ మార్కెట్, శ్రీరాజ మల్లికార్జున రైస్ డిపో, శేషాద్రి రైస్ డిపోలను అధికారులు పరిశీలించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా తూనికలు-కొలతల అధికారి శివరంజని, సహాయ పౌరసరఫరాల అధికారి సాయి రవి సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాజ మల్లికార్జున రైస్ డిపోలో బియ్యం తూకంలో తేడాలను అధికా రులు గుర్తించారు. దీంతో సదరు దుకాణంపై కేసు నమోదు చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా తూ నికలు-కొలతల అధికారి శివరంజని తెలిపారు. వినియోగదారులకు నిర్ణీత ధరలకు సరైన తూ కంతో బియ్యం విక్రయించాలని, నిబం ధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

2.39 ఎకరాల భూమి విద్యాశాఖకు బదిలీ, కలెక్టర్ కి కృతజ్ఞత తెలిపిన మాధవరం కృష్ణారావు



నవంబర్ 10(కూకట్ పల్లి): కెపిహెచ్ బి లోఎట్టకేలకు ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి 2.39 ఎకరాల భూమి విద్యాశాఖకు బదిలీ. కలెక్టర్ మనూ చౌదరికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ డివిజన్ రమ్యా గ్రౌండ్ వద్ద ప్రభుత్వ పాఠశాల నిర్మా ణం కోసం గతంలో కేటాయించిన 2.39 ఎకరాల స్థలాన్ని ఎ ట్టకేలకు హౌసింగ్ బోర్డు నుంచి విద్యాశాఖకు బదిలీ చేయడంతో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ మనూ చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుమారు మూడు సంవత్సరాల క్రితం రమ్యా గ్రౌండ్ వద్ద ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టి పాఠశాల పునా దులు కూడా వేయడం జరిగింది. అయితే అనంతరం ప్రభుత్వం మారడంతో హౌసింగ్ బోర్డ్ స్థలాలను అమ్మకాలకు పెట్టడంతో పాఠశాల నిర్మాణ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో హౌసింగ్ బోర్డ్ స్థలాలు అమ్మొద్దంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజా మద్దతుతో పోరాటం చేశారు. ముఖ్యంగా హౌసింగ్ బోర్డు పరిధిలో ఉన్న 2.39 ఎకరాల స్థలాన్ని విద్యాశాఖకు బదిలీ చేయడంలో జాప్యం జరగడంతో పాఠశాల నిర్మాణానికి ఆటంకం ఏర్పడింది. ఈ నేపథ్యంలో నియో జకవర్గంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పలుమార్లు కలెక్టర్‌తో పాటు సంబంధిత ప్రభుత్వ అధి కారులను కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడే ప్రభుత్వ పాఠశాల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని నిరంతరం కృషి చేశారు. స్థానిక ప్రజలు, కాలనీ వాసులు సైతం ఈ అంశంపై తమ పోరాటాన్ని కొన సాగించారు. ఎట్టకేలకు ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా, ప్రజల పోరాటం, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిరంతర కృషి ఫలితంగా 2.39 ఎకరాల స్థలాన్ని హౌసింగ్ బోర్డు నుంచి విద్యా శాఖకు బదిలీ చేయడం జరిగింది. దీంతో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలెక్టర్ మనూ చౌదరిని పాఠశాల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించి, విద్యార్థులకు అందుబాటులోకి వచ్చేలా చూడాలని, పాఠశాలను కూడా త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి భూమి బదిలీ ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించిన కలెక్టర్ మనూ చౌదరికి ఎమ్మెల్యే కృష్ణారావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ విషయంలో సహకరించిన ప్రభుత్వానికి కూడా ధన్య వాదాలు తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు కాలనీలకు సంబంధించిన భూములను 22-ఏ నిబంధనల పరిధిలో ఉంచడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత చదువుల కోసం విద్యా రుణాలు పొందడంలో, ఇతర అవసరాలకు బ్యాంకు రుణాలు తీసు కోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఆయా భూముల అం శాన్ని కూడా పరిశీలించి తగిన పరిష్కారం చూపాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాగేశ్వర రావు, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

■ రైతులు అధైర్యపడొద్దు.. మద్దతు ధరకు ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి..
■ అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి,
జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2026-27కు సంబంధించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన మొత్తం 418 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె లక్ష్మీ కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని కేంద్రాలు ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ధాన్యం కొనుగోలులో జాప్యం జరగకుండా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని నిబంధనల ప్రకా రం వెంటనే కొనుగోలు చేయాలని కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొ న్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంచుల్లో నింపి, కేటాయించిన రైస్ మిల్లులు లేదా గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లాలోని 418 కేం ద్రాలు సిద్ధంగా ఉన్నాయని అదనపు కలెక్టర్ భరోసా ఇచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని సమీ పంలోని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరారు.

సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో హరీశ్ రావు ఆకస్మిక తనిఖీ

■ డాక్టర్ల విధుల పట్ల నిర్లక్ష్యంపై ఆగ్రహం..
వైద్య సేవలు మెరుగుపడాలి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి,
సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించగా సంతకాలు చేసి విధులకు హాజరుకాని పలువురు వైద్యులు కనిపించడంతో సంబ ంధిత డాక్టర్లకు ఫోన్ చేసి ఆరా తీశారు. అనంతరం వివిధ వార్డులు, ఫార్మసీని పరిశీలించి రోగుల సమస్యలను అడిగి తెలు సుకున్నారు. అనంతరం వైద్యులు, అధికారులతో సమీక్ష నిర్వ హించిన హరీశ్



రావు మాట్లాడుతూ ఆసుపత్రిలో 318 మంది వైద్యులు ఉన్నప్పటికీ కీలక విభాగాల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో మందులు, సర్జికల్ పరికరాల కొరత ఏర్పడిందని, చిన్నపిల్లల వార్డులో పది వెంటిలేటర్లు పనిచేయడం లేదని ఆరోపించారు. సిద్దిపేట ఆసుపత్రికి సంబంధించిన రూ.30 కోట్ల ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయని విమర్శించారు. నిధుల కొరతతో మోకాలి చిప్పల మార్పిడి శస్త్రచికిత్సలు నిలిచిపో యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో 90 శాతం పూర్తయిన వెయ్యి పడకల ఆసుపత్రి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వైద్యులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలని, రోగులకు అవసరమైన శస్త్రచికిత్సలను 24 గంటల్లోగా నిర్వహిం చాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇకపై ప్రతి నెలా స్వయంగా ఆసుపత్రి పనితీరును సమీక్షిస్తానని, పేదలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ నెల 19న సిదిపేటకు సీఎం రేవంత్ రెడ్డి

■ సిద్దిపేట వేదికగా ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం
■ రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి రూ.5 లక్షల వరకు బీమా సౌకర్యం
■ సిద్దిపేట నియోజకవర్గంలో 1,121 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి,
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 19వ తేదీన సిద్దిపేటలో పర్యటించి ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభి ంచనున్నట్లు రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి రూ.5 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. మంగళవారం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ కట్టా హైమావతితో కలిసి సిద్దిపేట పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం కొండ భూదేవి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట మున్సిపాలిటీ, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, చిన్నకోడూరు, నారాయణరావుపేట, నంగునూరు మండలాలకు చెందిన 1,121 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా ప్రతి లబ్ధిదారుడికి నెలకు సుమారు రూ.1,200 వరకు ఆదా అవుతోందని వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు ప్రభుత్వం రూ.9 వేల కోట్లను ఆర్టీసీకి చెల్లించిందని తెలిపారు. మహిళలు ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకొని ఆ మొత్తాన్ని పిల్లల చదువులు, కుటుంబ అవసరాలకు వినియోగించు కుంటున్నారని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచి పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అవసరమైన వారికి ఎల్ఓసీలు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.3 వేల కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు సిద్దిపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి అందించామని, రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల ఇళ్లను పేదలకు కేటాయించామని తెలిపారు. రానున్న రెండేళ్లలో మరో రెండు లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెరుగైన భోజన సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు.



● నీటి పొదుపుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున రానున్న వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోకపోతే మే, జూన్ నెలల్లో తీవ్ర నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సిద్దిపేట పట్టణంలో అమృత్ పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు సరఫరా చేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించిన విధంగానే ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు కూడా సహకరించాలని కోరారు. జిల్లాలో కొత్తగా 15 వేల రేషన్ కార్డులు మంజూరు చేయడంతో అదనంగా 45 వేల మందికి లబ్ధి చేకూరిందని మంత్రి తెలిపారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి సిద్దిపేట పర్యటన సందర్భంగా ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.

● ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..
కలెక్టర్ హైమావతి

జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం, ఆత్మ చైర్మన్ పూజల గోపికృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సిద్దిపేట ఆర్డీఓ సదానందం, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

యూఏఈపై యువ భారత్ ఘన విజయం

70 పరుగుల తేడాతో గెలుపు.. అండర్-19 ఆసియా కప్ సెమీఫైనల్‌కు అర్హత

ఆర్యవీర్ సెహ్వాగ్ విధ్వంసకర సెంచరీ..

నాలుగు వికెట్లతో చెలరేగిన ఇషాన్ సూద్



మస్కట్: అండర్-19 ఆసియా కప్-2026లో భారత యువ జట్టు అద్భుత ప్రదర్శనతో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)తో మంగళవారం జరిగిన కీలక మ్యాచ్‌లో 70 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌లో భారీ స్కోరు సాధించిన భారత్.. అనంతరం బౌలింగ్‌లోనూ ప్రత్యర్థిని కట్టడి చేసింది. ఆర్యవీర్ సెహ్వాగ్ భారీ సెంచరీతో ఆకట్టుకోగా, బౌలర్ ఇషాన్ సూద్ నాలుగు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. **ఆర్యవీర్ అద్భుత ఇన్నింగ్స్**టాస్ గెలిచిన యూఏఈ తొలుత బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 309 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత ఓపెనర్ ఆర్యవీర్ సెహ్వాగ్ ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 168 బంతుల్లో 160 పరుగులు సాధించి జట్టుకు భారీ స్కోరు అందించాడు. అతడి ఇన్నింగ్స్‌లో 17 ఫోర్లు, ఏడు సిక్సర్లు ఉన్నాయి. మరోవైపు వీకే వినీత్ 69 బంతుల్లో 67 పరుగులతో అర్ధసెంచరీ సాధించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 193 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కెప్టెన్ లక్ష్య రాజేశ్ 17 పరుగులు చేయగా, యశ్‌బర్ధన్ చౌహాన్ 17 పరుగులతో రాణించాడు. చివర్లో మోహిత్ ఉల్వా, ఆర్యన్ సవ్వాని నాటౌట్‌గా నిలిచారు. దీంతో భారత్ 300 పరుగుల మార్కును దాటింది. **ఇషాన్ సూద్ బౌలింగ్ దెబ్బ**310 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన యూఏఈ భారత బౌలర్ల ధాటికి నిలవలేకపోయింది. వరుసగా వికెట్లు కోల్పోతూ నిర్ణీత ఓవర్లలో 239 పరుగులకే ఆలౌటైంది. యూఏఈ బ్యాటర్ అహ్మద్ 74 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. నూరుల్లా ఆయోబి 39, యాయిన్ రాయ్ 29, అయాన్ 27 పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు.భారత బౌలర్ ఇషాన్ సూద్ అద్భుతంగా బౌలింగ్ చేసి నాలుగు వికెట్లు పడగొట్టాడు. మోహిత్, మనాల్, కావ్య పటేల్, యశ్‌బర్ధన్, ఆర్యన్, అర్జున్ తలో వికెట్ సాధించారు. భారత బౌలర్లు సమష్టిగా రాణించడంతో యూఏఈ జట్టు లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. **సెమీస్‌లో అఫ్గానిస్థాన్‌తో పోరు**ఈ విజయంతో భారత యువ జట్టు అండర్-19 ఆసియా కప్ సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. బ్యాటింగ్‌లో ఆర్యవీర్ సెహ్వాగ్ అసాధారణ ప్రదర్శన, బౌలింగ్‌లో ఇషాన్ సూద్ కీలక వికెట్లు భారత విజయానికి ప్రధాన కారణమయ్యాయి. టోర్నీలో టైటిల్ లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారత జట్టు సెమీఫైనల్‌లో అఫ్గానిస్థాన్‌తో తలపడనుంది. యువ ఆటగాళ్ల సమష్టి ప్రదర్శనతో భారత శిబిరంలో ఉత్సాహం నెలకొంది.

ఢిల్లీ క్యాపిటల్స్‌లో ట్రేడింగ్‌కు బ్రేక్!

- **అక్షర్ పటేల్, ఆశుతోష్ శర్మ జట్టులోనే..**
- **ఐపీఎల్-2027కు ముందు కీలక నిర్ణయం.. కెప్టెన్సీపై ఇంకా ఉత్కంఠ**



న్యూఢిల్లీ: ఐపీఎల్-2027 సీజన్‌కు ముందు ఆటగాళ్ల బదిలీలపై జరుగుతున్న చర్చలకు ఢిల్లీ క్యాపిటల్స్ తెరదించింది. స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, యువ బ్యాటర్ ఆశుతోష్ శర్మలను ఇతర జట్లకు ట్రేడ్ చేసే ఆలోచన లేదని స్పష్టం చేసినట్లు సమాచారం. ఇప్పటికే తమ ట్రేడింగ్ ప్రక్రియను ముగించిన ఢిల్లీ క్యాపిటల్స్.. ఇకపై ఎలాంటి ఆటగాళ్ల మార్పిడులు చేపట్టబోమని ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించినట్లు కథనాలు పేర్కొన్నాయి.**అక్షర్‌పై చెన్నై ఆసక్తి** గత కొన్ని రోజులుగా అక్షర్ పటేల్‌ను చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి తీసుకోనున్నట్లు ప్రచారం జరిగింది. అతడి ఆల్‌రౌండ్ నైపుణ్యాలు చెన్నై జట్టుకు ఉపయోగపడతాయని వార్తలు వచ్చాయి. మరోవైపు ఆశుతోష్ శర్మపై గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఆసక్తి చూపినట్లు సమాచారం. అయితే ఈ ఇద్దరినీ వదులుకునేందుకు ఢిల్లీ క్యాపిటల్స్ సిద్ధంగా లేదని తాజా పరిణామాలతో స్పష్టమైంది.**ఆటతో ఆకట్టుకున్న ఆటగాళ్లు** 2026 ఐపీఎల్ సీజన్‌లో అక్షర్ పటేల్ 14 మ్యాచ్‌ల్లో 173 పరుగులు చేయడంతో పాటు 11 వికెట్లు పడగొట్టాడు. బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ జట్టుకు ఉపయోగపడే ఆటగాడిగా గుర్తింపు పొందాడు. మరోవైపు ఆశుతోష్ శర్మ ఎనిమిది మ్యాచ్‌ల్లో 171 పరుగులు సాధించాడు. 181.91 స్ట్రైక్‌రేట్‌తో వేగంగా పరుగులు సాధిస్తూ ఫినిషర్‌గా తన సత్తా చాటాడు. ఈ ప్రదర్శనల నేపథ్యంలో ఇద్దరినీ జట్టులో కొనసాగించాలని ఢిల్లీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

వర్షార్పణమైన మూడో వన్డే

- ఒక్క బంతి కూడా పడకుండానే రద్దు.. 2-0తో భారత్ ఆధిక్యం




హామిల్టన్: భారత్-న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన మూడో వన్డే వర్షం కారణంగా రద్దయింది. మంగళవారం హామిల్టన్‌లోని సెడ్డన్ పార్క్ వేదికగా జరగాల్సిన ఈ మ్యాచ్‌లో ఒక్క బంతి కూడా పడలేదు. వరుసగా కురిసిన వర్షంతో మైదానం ఆటకు అనుకూలంగా లేకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యాన్ని కొనసాగించింది.టాస్ ఆలస్యంగా జరగ్గా, భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. వర్షం కారణంగా మ్యాచ్‌ను 40 ఓవర్లకు కుదించినప్పటికీ ఆట ప్రారంభానికి మరోసారి అంతరాయం ఏర్పడింది. అంపైర్లు పలుమార్లు మైదానాన్ని పరిశీలించినా పరిస్థితులు అనుకూలించకపోవడంతో చివరకు మ్యాచ్‌ను రద్దు చేశారు.ఇప్పటికే తొలి రెండు వన్డేల్లో భారత్ విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో, రెండో వన్డేలో డక్‌వర్త్ లూయిస్ విధానంలో నాలుగు పరుగుల తేడాతో గెలుపొందింది. మూడో మ్యాచ్ రద్దు కావడంతో భారత్ సిరీస్ ఓటమి ప్రమాదం నుంచి బయటపడింది.సిరీస్‌లో నాలుగో వన్డే నవంబర్ 13న, ఐదో వన్డే నవంబర్ 15న జరగనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచి సిరీస్‌ను సమం చేయాలని న్యూజిలాండ్ భావిస్తుండగా, మిగిలిన మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భారత్ పట్టుదలగా ఉంది.

ఐపీఎల్‌లో మరో రెండు కొత్త జట్లు!

2028 నుంచి 12 జట్లతో టోర్నీ నిర్వహణకు బీసీసీఐ కసరత్తు

రేసులో పుణె, వడోదర నగరాలు.. ఒక్కో జట్టు విలువ రూ.వేల కోట్లకు పైమాటే!



న్యూఢిల్లీ: ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ఆదరణ కలిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మరింత విస్తరించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. 2028 సీజన్ నుంచి మరో రెండు కొత్త జట్లను ప్రవేశపెట్టి టోర్నీని 12 జట్లకు పెంచాలని యోచిస్తున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ కొత్త జట్ల కోసం మహారాష్ట్రలోని పుణె, గుజరాత్‌లోని వడోదర నగరాలు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రతిపాదనపై ఇంకా ప్రాథమిక స్థాయిలోనే చర్చలు జరుగుతున్నాయని, తుది నిర్ణయం వెలువడాల్సి ఉందని సమాచారం. **పెట్టుబడులకు ఆసక్తి** ఐపీఎల్ క్రికెట్ టోర్నీకి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణతో కొత్త జట్ల కొనుగోలుకు దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కో కొత్త ఫ్రాంచైజీ విలువ ఒక బిలియన్ డాలర్లకు పైగా ఉండవచ్చని అంచనా. యూరప్‌కు చెందిన ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు, పశ్చిమాసియా సావరిన్ వెల్త్ ఫండ్లు, భారతీయ వ్యాపార సంస్థలు, అమెరికాకు చెందిన పెట్టుబడిదారులు కొత్త జట్లలో వాటాలు కొనుగోలు చేసేందుకు పరిశీలిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.**పుణెకు గతంలోనూ ఐపీఎల్ అనుబంధం**పుణె నగరానికి ఐపీఎల్‌తో గతంలోనూ అనుబంధం ఉంది. 2011 నుంచి 2013 వరకు పుణె వారియర్స్ ఇండియా జట్టు ఈ నగరానికి ప్రాతినిధ్యం వహించింది. ఆ తర్వాత 2016, 2017 సీజన్లలో రైజింగ్ పుణె సూపర్‌జెయింట్ జట్టు బరిలోకి దిగింది. 2017లో ఫైనల్‌కు చేరిన ఆ జట్టు ముంబై ఇండియన్స్ చేతిలో ఒక్క పరుగు తేడాతో ఓటమి పాలైంది. దీంతో పుణెలో మళ్లీ ఐపీఎల్ జట్టు ఏర్పాటైతే క్రికెట్ అభిమానులకు మరింత ఉత్సాహం కలగనుంది.**వడోదరకు కొత్త అవకాశం** గుజరాత్‌లోని వడోదర కూడా కొత్త ఐపీఎల్ జట్టు కోసం పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే అహ్మదాబాద్ కేంద్రంగా గుజరాత్ టైటాన్స్ జట్టు కొనసాగుతోంది. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వడోదరను మరో క్రికెట్ కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలున్నాయి. ఈ నగరంలో ఐపీఎల్ జట్టు ఏర్పాటైతే గుజరాత్‌లో క్రికెట్‌కు మరింత ప్రాధాన్యత పెరగనుంది.**భారీగా పెరిగిన ఐపీఎల్ జట్ల విలువ** ఇటీవల ఐపీఎల్ జట్ల యాజమాన్య మార్పులు, పెట్టుబడుల ఒప్పందాలు ఫ్రాంచైజీల విలువను భారీగా పెంచాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు విలువ 1.78 బిలియన్ డాలర్లుగా, రాజస్థాన్ రాయల్స్ విలువ 1.65 బిలియన్ డాలర్లుగా వార్తల్లో నిలిచాయి. గతంలో 2022 సీజన్‌కు ముందు లక్నో సూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు ఐపీఎల్‌లోకి ప్రవేశించాయి.**ప్రసార హక్కులపై కీలక నిర్ణయం**2023 నుంచి 2027 వరకు ఐపీఎల్ ప్రసార హక్కుల ద్వారా బీసీసీఐకి 6.2 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరింది. 2028 నుంచి ప్రారంభమయ్యే తదుపరి ప్రసార హక్కుల కాలంతో కొత్త జట్ల ప్రవేశాన్ని అనుసంధానించే అవకాశం ఉంది. అయితే అదనపు మ్యాచ్‌ల నిర్వహణ, ఆటగాళ్ల అందుబాటు, ప్రసార సంస్థల ఆసక్తి, వాణిజ్యపరమైన అంశాలను బీసీసీఐ

సాండ్‌పేపర్ వివాదంపై స్టార్క్ స్పందన

ఎనిమిదేళ్ల క్రితం జరిగిన ఘటనపై పాత వైఖరికే కట్టుబడి ఉన్నా

ఖవాజా వ్యాఖ్యలతో మళ్లీ తెరపైకి వచ్చిన బాల్ ట్యాంపరింగ్ వివాదం



సిడ్నీ: ఆస్ట్రేలియా క్రికెట్‌లో ఎనిమిదేళ్ల క్రితం సంచలనం సృష్టించిన బాల్ ట్యాంపరింగ్ (సాండ్‌పేపర్) వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. మాజీ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా తన ఆత్మకథ 'సర్వ్'లో చేసిన వ్యాఖ్యలపై ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ స్పందించాడు. 2018లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో బంతి ఆకారాన్ని మార్చేందుకు సాండ్‌పేపర్ ఉపయోగించిన ఘటనపై తన అభిప్రాయంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశాడు.**ఖవాజా సంచలన ఆరోపణలు**2018లో కేప్‌టౌన్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టెస్టులో ఆస్ట్రేలియా ఆటగాళ్లు బంతిని ట్యాంపరింగ్ చేయడం ప్రపంచ క్రికెట్‌లో తీవ్ర కలకలం రేపింది. అప్పట్లో కెప్టెన్ స్టీవ్ స్మిత్, వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్, కామెరాన్ బాన్‌క్రాఫ్ట్‌పై చర్యలు తీసుకున్నారు. అయితే ఈ ఘటనలో జట్టులోని పలువురికి ముందుగానే విషయం తెలుసని ఖవాజా తన పుస్తకంలో పేర్కొన్నాడు. కేవలం ముగ్గురిపైనే బాధ్యత మోపడం సరికాదని, జట్టు మొత్తం బాధ్యత వహించాల్సిందని తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. కేప్‌టౌన్ టెస్టుకు ముందు పోర్ట్ ఎలిజబెత్ టెస్టులోనూ బంతిని ట్యాంపరింగ్ చేశారని ఆరోపించాడు. **నా అభిప్రాయంలో మార్పులేదు: స్టార్క్**ఖవాజా వ్యాఖ్యలపై స్పందించిన స్టార్క్.. ఎనిమిదేళ్ల క్రితం జరిగిన ఘటనపై తన జ్ఞాపకాలు, అభిప్రాయాలు మారలేదని తెలిపాడు. 2021లో తాము విడుదల చేసిన సంయుక్త ప్రకటనకే కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశాడు. మైదానంలో బంతిని మార్చేందుకు విదేశీ పదార్థాన్ని తీసుకెళ్లిన విషయం తమకు తెలియదని అప్పట్లోనే చెప్పామని గుర్తుచేశాడు. పోర్ట్ ఎలిజబెత్ టెస్టులోనూ ట్యాంపరింగ్ జరిగిందన్న విషయం తనకు ఇప్పుడే తెలిసిందని పేర్కొన్నాడు.**విచారణను మళ్లీ ప్రారంభించం: క్రికెట్ ఆస్ట్రేలియా**మరోవైపు ఈ వివాదంపై మళ్లీ విచారణ చేపట్టే ఉద్దేశం లేదని క్రికెట్ ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. ఇప్పటికే విచారణ పూర్తయిందని, ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ ఈ అంశాన్ని తెరపైకి తీసుకురావడం వల్ల ప్రయోజనం లేదని సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ టాడ్ గ్రీన్‌బర్గ్ వెల్లడించాడు. అయితే ఖవాజా చేసిన వ్యాఖ్యలకు డేవిడ్ వార్నర్ మద్దతు తెలపడంతో ఆస్ట్రేలియా క్రికెట్‌లో ఈ వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.ఎనిమిదేళ్ల క్రితం ముగిసినట్లు భావించిన సాండ్‌పేపర్ వివాదం.. తాజా ఆరోపణలతో మళ్లీ ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేస్తోంది.



'పొలిమేర 3' గ్లింప్స్

కొమరయ్య తాంత్రికం.. అర్జున్ సర్జా పవర్ఫుల్ ఎంట్రీ

ఓటీటీలో మా ఊరి పొలిమేర తెచ్చుకున్న రెస్పాన్స్, ఆ తర్వాత థియేటర్లలో పొలిమేర 2 సాధించిన సక్సెస్ తో ఈ ఫ్రాంచైజీకి మంచి క్రేజ్ ఏర్పడింది. తక్కువ బడ్జెట్ తో మొదలై బాక్సాఫీస్ వద్ద పెద్ద హిట్ కొట్టిన ఈ సిరీస్ ఇప్పుడు మరో కథతో సిద్ధమవుతోంది. దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ మూడో భాగాన్ని అంతకంటే భారీ స్కేల్ లో సిద్ధం చేస్తున్నారు. దీపావళి పండుగ సందర్భంగా పొలిమేర 3 నుంచి వదిలిన స్పెషల్ గ్లింప్స్ ప్రేక్షకుల్లో సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. 5 వీడియో ప్రారంభంలో ఒక పాత గుడి గోపురం చుట్టూ కాకులు తిరగడం, ఆకాశంలో అమావాస్య సూర్యగ్రహణం కనిపించి మిస్టీరియస్ వైబ్ సెట్ చేశారు. ఆ వెంటనే గాల్లో తేలివచ్చే ఈక, విష్ణువు నుంచి శివుడి రూపానికి మారే మార్ఫింగ్ విజువల్స్ చూపించారు. అనంతరం శేషశయనుడైన అనంత పద్మనాభ స్వామి భారీ విగ్రహం తెరపైకి వస్తుంది. గత రెండు భాగాల్లో కథను నడిపించిన కొమరయ్య పాత్ర ఇందులోనూ కొనసాగుతున్నట్లు క్లారిటీ ఇచ్చారు. ఒంటిపై బట్టలు లేకుండా నేలపై ముగ్గుల మధ్య కూర్చుని, పుర్రె ముందు దీపాలు వెలిగించి చేతబడులు చేస్తూ సత్యం రాజేష్ కనిపించిన తీరు పాత సినిమాల ఫ్లేవర్ ను గుర్తుచేసింది. ఈ మూడో పార్ట్ లో కొమరయ్య ఎలాంటి తాంత్రిక పూజలు చేయబోతున్నాడనే దానిపై ప్రేక్షకుల్లో ఆలోచనలు రేకెత్తించేలా ఆ షాట్ కుదిరింది ఈ వీడియోలో అసలైన సర్ ప్రైజ్ ఎలిమెంట్ గా నిలిచింది యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా ఎంట్రీ. విరావి అనే పవర్ఫుల్ యోధుడు పాత్రలో ఆయనను పరిచయం చేశారు. నుదుటిపై తిరునామం, రక్తపు మరకలు, పిల్లి కళ్లతో పొడవాటి జుట్టుతో ఉన్న ఆయన రగ్గడ్ అవతారం చాలా కొత్తగా ఉంది. చేతిలో కత్తులు పట్టుకుని అడవిలో శవాల గుట్టల మధ్య నడుస్తూ వచ్చే సీన్ అర్జున్ క్యారెక్టర్ డెప్త్‌ను క్లియర్ గా చాటిచెప్పింది. టెక్నికల్ పరంగా చూస్తే పొలిమేర ప్రపంచం చాలా పెద్దగా విస్తరించినట్లు విజువల్స్ చూస్తే అర్థమవుతుంది. కృష్ణ ప్రసాద్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సిద్ధార్థ్ కెమెరా పనితనం గ్లింప్స్ కు మంచి థ్రిల్లింగ్ ఫీల్ తెచ్చాయి. వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్లపై నిర్మాతలు ఎక్కడా తగ్గకుండా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇందులో బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకేందు మౌళి కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

'అలియాస్ రుక్మిణి' షూటింగ్ పూర్తి..





నితిన్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా వినోదాత్మక చిత్రం 'అలియాస్ రుక్మిణి' షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. మురళీకాంత్ దేవసోత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ మొత్తం ముగిసినట్లు నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ స్పష్టం చేశారు.
ఈ చిత్రాన్ని నేచురల్ స్టార్ నాని సమర్పిస్తుండగా, యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి ఘంటా నిర్మిస్తున్నారు. "అలియాస్ రుక్మిణి షూటింగ్ పూర్తయింది. మరో 25 రోజుల్లో ఎన్నో చెప్పలేని అందమైన భావోద్వేగాలతో కూడిన ఈ చిత్రాన్ని థియేటర్లలో వేడుకగా జరుపుకుందాం" అని నిర్మాణ సంస్థ పేర్కొంది.దీపావళి పండుగకు ముందు ఈ చిత్రం నుంచి నితిన్ పాత్రకు సంబంధించిన ప్రత్యేక వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆయన 'యంగ్ కృష్ణ' అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ వీడియోను పంచుకుంటూ, "ప్రతి ప్రేమకథకు ఒక 'ముందు' కథ ఉంటుంది. యంగ్ కృష్ణ.. ఓ కలలు కనే యువకుడు. ఇందులో నన్ను సరికొత్తగా చూస్తారు" అని నితిన్ పేర్కొన్నారు. రుక్మిణి ఆయన జీవితంలోకి రాకముందు కృష్ణ జీవితం ఎలా ఉండేదో ఈ వీడియో ద్వారా పరిచయం చేశారు. ఇందులో రుక్మిణి పాత్రలో ఆఫియా సయ్యద్ కనిపించనున్నారు.గతంలో విడుదలైన ఈ సినిమా టైటిల్ టీజర్ కూడా ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. ఆ టీజర్‌లో నటుడు నాని, దర్శకుడు మురళీ మధ్య జరిగే కథా చర్చ ఆకట్టుకుంది. కృష్ణ కథ అని చెప్పి, రుక్మిణి రానిన పుస్తకాలను ప్రస్తావించగా.. కుర్చీలో కూర్చుని నిద్రపోతున్న నితిన్ మేల్కొని "రుక్మిణి నా భార్య" అని చెప్పే డైలాగ్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కాన్సెప్ట్ విన్న నాని ఎంతో ఇంప్రెస్ అయ్యి, షూటింగ్ ఎప్పుడు మొదలుపెడదామని ఉత్సాహం చూపించడం టీజర్‌లో కనిపించింది.ఈ సినిమాకు ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. జోమన్ టి. జాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించగా, విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, రేఖ బొగ్గరపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి రమణ మాధవరం సహ దర్శకత్వం వహించారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 4న వెండితెరపై ప్రేక్షకులను పలకరించనుంది.

టాలీవుడ్ పై కన్నేసిన మలయాళ బ్యూటీ!



మాలీవుడ్ నుంచి టాలీవుడ్ కి దిగుమతై సత్తా చాటిన భామలెంతో మంది. ముంబై భామల తర్వాత ఆ రేంజ్ లో ఫేమస్ అయింది కేరళ కుట్టీలే అనడంలో ఎలాంటి సందేహం లేదు. నయనతార, సాయి పల్లవి, నిత్యా మీనన్, మాళవిక మోహనన్, నివేదా థామస్, కీర్తి సురేష్, అనుపమ పరమేశ్వరన్, సంయుక్తా మీనన్ వంటి భామలు టాలీవుడ్ లో ఎంత ఫేమస్ అయ్యారో తెలిసిందే. తాజాగా ఇదే బాటలోనే మరో మలయాళ ముద్దుగుమ్మ అనస్వర రాజన్ టాలీవుడ్ ..కోలీవుడ్ కోటలను కైవసం చేసుకునేందుకు సిద్ధమైంది.మలయాళంలో -తన్నీర్ మథన్ దినంగల్-, -నేరు-, -సుపర్ శరణ్య- వంటి హిట్ చిత్రాలతో నేచురల్ పెర్ఫార్మర్‌గా పేరు తెచ్చుకున్న అమ్మడు ఇప్పుడు తెలుగు, తమిళ ఇండస్ట్రీలపై ఫోకస్ పెట్టింది. సొంత ఇండస్ట్రీలో వరుస హిట్లు అందుకోవడంతో పాటు ఫిల్మ్‌ఫేర్ వంటి ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్న అమ్మడు క్యూట్ లుక్స్ .. నటనతో తెలుగు మేకర్స్ దృష్టిని కూడా ఆకర్షిస్తుంది. హోమ్లీ లుక్‌తో పాటు కథానాయికగా ఏ తరహా పాత్రనైనా పండించగల ప్రతిభ ఉండటంతో టాలీవుడ్ నుంచి సొగసరికి అవకాశాలు తలుపు తడుతున్నాయి. దక్షిణాదిలో మార్కెట్‌ను విస్తరించుకునేందుకు ఇదే సరైన సమయమని భావించిన బ్యూటీ టాలీవుడ్ వైపు వేగంగా అడుగులు వేస్తుంది. ఇప్పటికే రోషన్ మేక సరసన -ఛాంపియన్- చిత్రంతో టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అక్కినేని నాగార్జున సమర్పణలో రూపొందుతున్న -ఇట్లు అర్జున- అనే క్రేజీ ప్రాజెక్ట్‌లో నటిస్తోంది. అలాగే -7 జీ రెయిన్ బో కాలనీ 2-లోనూ అమ్మడు ఎంపికైంది. -బృందావన కాలనీ- సినిమాకు సీక్వెల్ గా రూపొందుతున్న చిత్రమిదిఅలాగే మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తోన్న -కాకా- చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈసినిమా గనుక హిట్ అయితే అనస్వర పేరు టాలీవుడ్ లో మారు మ్రోగిపోతుంది. దీంతో పాటు హీరోయిన్ గా ఎంపికైన చిత్రాలు సక్సెస్ అయితే టాలీవుడ్ లో అమ్మడి ఇమేజ్ కి తిరుగుండదు. ప్రస్తుతం ఫామ్ లో ఉన్న యంగ్ హీరోలకు కొత్త భామలు అవసరం.

"రాజకీయాలను నిశితంగా గమనిస్తున్నా"..

పొలిటికల్ ఎంట్రీపై హీరో సూర్య ఆసక్తికర వ్యాఖ్యలు



తమిళనాడులో నటుడు విజయ్ రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడంతో మరో హీరో సూర్య రాజకీయ ప్రవేశంపై చర్చ మొదలైంది. ఆయన కూడా రాజకీయాల్లోకి వస్తారా? విజయ్ బాటలో నడుస్తారా? అంటూ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ ప్రశ్నలకు సూర్య స్వయంగా సమాధానమిచ్చారు. ప్రస్తుతానికి రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని స్పష్టం చేశారు.చెన్నైలో జరిగిన తన తాజా చిత్రం 'సీన్' విజయోత్సవ కార్యక్రమంలో సూర్య ఈ విషయంపై మాట్లాడారు. రాజకీయాల్లోకి రావడం లేదని చెబుతూనే.. రాజకీయాలంటే తనకు ద్వేషం లేదని పేర్కొన్నారు. రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నానని చెప్పారు. ఆ రంగంపై పూర్తిస్థాయి అవగాహన, బాధ్యతల గురించి తెలుసుకోకుండా రాజకీయాల్లోకి అడుగుపెట్టబోనని స్పష్టం చేశారు.
సూర్య రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు సాయం చేస్తున్న ఆయన 'అగరం ఫౌండేషన్' సేవా కార్యక్రమాలు ఈ చర్చకు కారణమయ్యాయి.
సూర్య నటించిన 'సీన్' సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది. జీతు మాధవన్ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ కామెడీ చిత్రంలో నజ్రియా నజీమ్, మలయాళ నటుడు నస్లెన్ కీలక పాత్రల్లో నటించారు. నవంబర్ 6న విడుదలైన ఈ సినిమా తొలి మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.116 కోట్లకు పైగా వసూలు చేసినట్లు సాక్‌నిల్క్ వెల్లడించింది.

ఎల్ఏసీఎంఏ గాలాలో హృతిక్...

అరుదైన ఘనత సాధించిన తొలి భారత నటుడిగా రికార్డ్



బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవాన్ని అందుకున్నాడు. లాస్ ఏంజిల్స్‌లో ప్రతిష్టాత్మకంగా జరిగే ఎల్ఏసీఎంఏ ఆర్ట్ + ఫిల్మ్ గాలాకు హాజరైన తొలి భారతీయ నటుడిగా చరిత్ర సృష్టించాడు. నవంబర్ 7న జరిగిన ఈ 15వ వార్షికోత్సవ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.
ఈ కార్యక్రమానికి హృతిక్ ఇటాలియన్ లగ్జరీ బ్రాండ్ 'బ్రునెల్లో కుసినెల్లి' డిజైన్ చేసిన డార్క్ బ్లూ టక్సెడోలో హాజరయ్యాడు. రెడ్ కార్పెట్‌పై ఫొటోగ్రాఫర్లకు రెండు చేతులు జోడించి నమస్కారం పెట్టి, భారతీయ సంస్కృతిని చాటాడు. ఈ దృశ్యాలు, అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ప్రముఖ హాలీవుడ్ నటుడు లియోనార్డో డికాప్రియో సహ-చైర్‌గా వ్యవహరించే ఈ గాలా ఆర్ట్, సినిమా రంగాలను ప్రోత్సహించడానికి నిధులు సేకరిస్తుంది. ఈ ఏడాది ఈ వేడుక ద్వారా దాదాపు 70 లక్షల డాలర్లు సమీకరించారు. ఈ ఈవెంట్‌లో హృతిక్‌తో పాటు టామ్ హ్యాంక్స్, కిమ్ కర్దాషియన్, ఆండ్రూ గార్‌ఫీల్డ్, తిమోథీ చలమెట్ వంటి అనేక మంది హాలీవుడ్ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ వేడుకలో హృతిక్‌ను భారత సంతతికి చెందిన నిర్మాత కవితా గుప్తా హోస్ట్ చేశారు. 'డ్యూన్' చిత్ర దర్శకుడు డెనిస్ విల్లెన్యూవ్, నటి నికోల్ కిడ్‌మాన్‌లతో హృతిక్ దిగిన ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. ఇక సినిమాల విషయానికొస్తే, ఇటీవల 'వార్ 2'తో విజయం సాధించిన హృతిక్, త్వరలో 'క్రిష్ 4' చిత్రంతో నటుడిగా, దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు రానున్నాడు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com